ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 204 ఆదివారం 12 - 07 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 204 Sunday 12 - 07 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

### పునరుద్ధరణ పూర్తయ్యే వరకు

## గేట్లు తెరిచే ఉంచాలి

- బ్యారేజీ గేట్లు మూస్తే కూలిపోతాయి
- కాళేశ్వరం బ్యారేజీల గేట్లు మూయడం ప్రమాదకరమని ముఖ్యమంత్రి హెచ్చరిక
- పునరుద్ధరణ పూర్తయ్యే వరకు గేట్లు తెరిచే ఉంచాలని స్పష్టీకరణ
- జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారమే మరమ్మతులు
- బీఆర్ఎస్ నేతల కమిటీ సిఫార్సులను పక్కనపెడుతున్నట్లు వెల్లడి
- గత ప్రభుత్వ అవినీతి వల్లే ప్రాజెక్టుకు ఈ దుస్థితి అని విమర్శలు



**వార్త సంధ్య, హైదరాబాద్, జులై 11 :**
కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల పునరుద్ధరణ పనులు పూర్తికాకుండా గేట్లు మూసివేస్తే, వాటి మనుగడకే పెను ప్రమాదం వాటిల్లుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. బ్యారేజీల భద్రత విషయంలో నిపుణుల కమిటీ చేసిన సిఫార్సులను తు.చ. తప్పకుండా పాటించడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి, కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డను వెన్నెముకగా, శ్రీపాద యల్లంపల్లిని గుండెకాయగా అభివర్ణించారు. మేడిగడ్డ నిర్మాణ సమయంలో ఎదురయ్యే సవాళ్లపై గత ప్రభుత్వ హయాంలోనే ఇంజనీర్లు హెచ్చరించినప్పటికీ, కొందరు అధికారులు ఇప్పుడు మాట మారుస్తున్నారని ఆయన ఆరోపించారు. బ్యారేజీల పునరుద్ధరణ కోసం జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కమిటీ చేసిన సూచనలనే తమ ప్రభుత్వం పాటిస్తుందని, బీఆర్ఎస్ నేతలతో కూడిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవడం లేదని తేల్చిచెప్పారు. "పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయకుండా గేట్లు మూసివేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మాణాలు స్థిరంగా ఉన్నప్పుడే నీటి నిల్వ, పంపింగ్ సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయడానికి మేడిగడ్డలో కనీసం 5 టీఎంసీల నీటి నిల్వ అవసరమని, అయితే భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిపుణుల సలహాల మేరకే

## రైతాంగాన్ని రేవంత్ నిలువునా ముంచేస్తున్నారు




- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు మూయకుండానే కన్నెపల్లి నుంచి నీటిని లిఫ్ట్ చేయవచ్చన్న కేటీఆర్
- 100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని ఎత్తిపోయవచ్చని వ్యాఖ్య
- కాళేశ్వరంను బద్నాం చేయాలనే కుట్రతోనే నీళ్లు ఇవ్వడం లేదని ఆరోపణ



### రంగారెడ్డి జిల్లా హత్యలపై

## మంత్రి సీతక్క దిగ్భ్రాంతి

- కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం
- షాబాద్, దైవాలగూడ ప్రాంతాల్లో ఆరుగురిని హత్య చేసిన రాజ్ కుమార్
- తనపై పోక్సో కేసు పెట్టి జైలుకు పంపించారని కక్ష
- బెయిల్ పై బయటకు వచ్చిన వెంటనే హత్యలు చేసిన వైనం

**వార్త సంధ్య, హైదరాబాద్, జులై 11 :**
రంగారెడ్డి జిల్లా షాబాద్, దైవాలగూడ ప్రాంతాల్లో జరిగిన ఘోర హత్యల ఘటనపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి, ఘటన వివరాలు తెలియగానే సంబంధిత పోలీస్ కమిషనర్‌తో ఫోన్ ద్వారా - మిగతా 2 లో




## తిరుమలకు పోటెత్తిన భక్తులు

- శ్రీవారి దర్శనానికి 30 గంటల సమయం
- తిరుమల కొండపై విపరీతమైన రద్దీ
- వారాంతం కావడంతో పెరిగిన భక్తుల తాకిడి
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు దాటిన క్యూలైన్లు
- ఒక్కరోజే రూ. 4.26 కోట్ల హుండీ ఆదాయం

**వార్త సంధ్య, తిరుమల, జులై 11 :**
తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై విపరీతమైన రద్దీ నెలకొంది. శ్రీవారి సర్వదర్శనం కోసం భక్తులు దాదాపు 24 నుంచి 30 గంటల పాటు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సామాన్య భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లు బయట పాచికాల్వ గంగమ్మ గుడి వరకు బారులు తీరాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని, భక్తులు తమ ప్రయాణాలను ప్లాన్ - మిగతా 2 లో

## ప్రపంచ వాయుసేనల్లో భారత్‌కు 3వ స్థానం


- మరోసారి చైనాను అధిగమించిన ఐఏఎఫ్
- గ్లోబల్ ఎయిర్ పవర్ ర్యాంకింగ్స్‌లో భారత వాయుసేనకు మూడో స్థానం
- వరుసగా ఐదో ఏడాది చైనాను అధిగమించిన ఐఏఎఫ్
- అమెరికా, రష్యా తర్వాత మూడో శక్తివంతమైన వాయుసేనగా గుర్తింపు
- నాణ్యత, ఆధునికీకరణ వల్లే భారత్‌కు మెరుగైన ర్యాంకు
- 1,716 విమానాలతో పటిష్ఠంగా ఉన్న భారత వాయుసేన



**వార్త సంధ్య, ఢిల్లీ, జులై 11 :**
ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన వాయుసేనల జాబితాలో భారత వాయుసేన (ఐఏఎఫ్) మరోసారి తన సత్తా చాటింది. వరల్డ్ డైరెక్టరీ ఆఫ్ మోడరన్ మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్ (డబ్ల్యుడీఎంఎంఏ) విడుదల చేసిన 2026 గ్లోబల్ ఎయిర్ పవర్ ర్యాంకింగ్స్‌లో భారత్ మూడో స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో వరుసగా ఐదో ఏడాది కూడా చైనాను వెనక్కి నెట్టి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ ర్యాంకింగ్స్‌లో అమెరికాకు చెందిన వివిధ వైమానిక విభాగాలు అగ్రస్థానంలో ఉండగా, రష్యా రెండో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో, స్వతంత్ర జాతీయ వాయుసేనల పరంగా విశ్లేషిస్తే అమెరికా, రష్యాల తర్వాత ప్రపంచంలోనే మూడో అత్యంత శక్తిమంతమైన వాయుసేనగా భారత్ - మిగతా 2 లో

## తెలంగాణ బుల్లెట్ ట్రైన్ హబ్‌గా అవతరించబోతోంది

- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్
- గంటల్లోనే చెన్నై, ముంబై.. తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్లు
- తెలంగాణ బుల్లెట్ ట్రైన్ హబ్‌గా అవతరించబోతోందన్న అశ్వినీ వైష్ణవ్
- హైదరాబాద్ నుంచి విజయవాడకు గంటలో చేరుకోవచ్చన్న రైల్వే మంత్రి
- తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయని వ్యాఖ్య




**వార్త సంధ్య, హైదరాబాద్, జులై 11 :**
దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఏడు బుల్లెట్ రైళ్లలో, ఏకంగా మూడు రూట్లు తెలంగాణకే దక్కడం విశేషమని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ వల్లే రాష్ట్రానికి ఈ భారీ ప్రాజెక్టులు వచ్చాయని, రాబోయే రోజుల్లో తెలంగాణ - మిగతా 2 లో

## ఆస్ట్రేలియా నుంచి తమిళనాడుకు మూడు పురాతన ఆలయ విగ్రహాలు



- భారత్‌కు ఆసీస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ఆస్ట్రేలియా నుంచి భారత్‌కు తిరిగి రానున్న రూ.8 కోట్ల విలువైన విగ్రహాలు
- ఇటీవల ప్రధాని మోదీ పర్యటనతో దౌత్య విజయం

**వార్త సంధ్య, ఢిల్లీ, జులై 11 :**
భారత సాంస్కృతిక వారసత్వానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. తమిళనాడులోని పురాతన దేవాలయాల నుంచి విదేశాలకు అక్రమంగా తరలించబడిన మూడు అత్యంత విలువైన పురాతన విగ్రహాలను తిరిగి భారతదేశానికి అప్పగించేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు పురాతన విగ్రహాలను ఆస్ట్రేలియా నుంచి స్వదేశానికి తీసుకొచ్చేందుకు స్మగ్లింగ్ నిరోధక విభాగం చేపట్టిన చర్యలు ఫలించాయి. విగ్రహాలు తమిళనాడులోని ఆలయాలకు చెందినవని, వీటిని అక్రమంగా దేశం దాటించారని ఐడల్ వింగ్ అధికారులు ఆధారాలను సమర్పించారు. దీంతో ఆస్ట్రేలియా ప్రభుత్వం వీటిని వెనక్కి ఇచ్చేందుకు ఒప్పుకుంది. ఈ సాంస్కృతిక - మిగతా 2 లో



### హెలికాప్టర్ ఆపితే..


## రైల్లో వస్తారు

- జగన్ భీమవరం పర్యటనపై పేర్ని నాని
- జగన్ భీమవరం పర్యటనను కూటమి ప్రభుత్వం అడ్డుకోలేదన్న పేర్ని నాని
- హెలిప్యాడ్‌కు పర్మిషన్ ఇవ్వకపోతే జగన్ రైలు ఎక్కైనా వస్తారని వ్యాఖ్య
- ఆక్వా రైతుల సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ

**వార్త సంధ్య, అమరావతి, జులై 11 :**
ఆక్వా రైతుల సమస్యలపై వైసీపీ అధినేత జగన్ చేపట్టబోయే భీమవరం పర్యటనను కూటమి ప్రభుత్వం ఏ రకంగానూ అడ్డుకోలేదని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు. ఒకవేళ హెలిప్యాడ్‌కు పర్మిషన్ ఇవ్వకపోతే.. జగన్ రైలు ఎక్కైనా సరే భీమవరం వచ్చి రైతులను కలుస్తారని తేల్చిచెప్పారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలోని - మిగతా 2 లో

### ముంబయిలో పవన్ కల్యాణ్‌కు

## శస్త్రచికిత్స విజయవంతం



- త్వరగా కోలుకోవాలని సీఎం, లోకేశ్ ఆకాంక్ష
- రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్ తో బాధపడుతున్న పవన్
- ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స
- మూడు గంటల పాటు కొనసాగిన ఆపరేషన్

**వార్త సంధ్య, అమరావతి, జులై 11 :**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. శనివారం ముంబయిలోని ఓ ఆస్పత్రిలో ఆయనకు వైద్యులు ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం ఆయనను ఆపరేషన్ రూమ్ నుంచి రికవరీ రూమ్‌కు తరలించినట్లు వైద్య బృందం - మిగతా 2 లో

### వియత్నాం

## విహారయాత్రలో విషాదం

- బోటు మునిగి ఇద్దరు ఏపీ వాసులు మృతి
- బోటు ప్రమాదంలో కడప వాసి ముడియం శ్రీధర్, మచిలీపట్నానికి చెందిన గెల్లి జయశ్రీ మృతి
- బందరు వాసి గెల్లి కిశోర్‌కు తీవ్ర అస్వస్థత, పరిస్థితి విషమం
- ఓ మొబైల్ కంపెనీ భారత్ నుంచి తమ డిస్ట్రిబ్యూటర్లను కుటుంబాలను వియత్నాం ట్రిప్ తీసుకెళ్లింది
- మొత్తం 250 మంది యాత్రకులలో ఏపీ నుంచి 35, తెలంగాణ నుంచి 40 మంది



**వార్త సంధ్య, అమరావతి, జులై 11 :**
వియత్నాం పర్యటనకు వెళ్లిన భారతీయులకు ఊహించని విషాదం ఎదురైంది. ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో వీరు ప్రయాణిస్తున్న స్పీడ్ బోటు బోల్తా పడింది. ఈ ఘటనలో 15 మంది భారత టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో తెలుగు రాష్ట్రాల వాసులున్నారు. కడప జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నంకు చెందిన జయశ్రీ మరణించారు. కడపకు చెందిన మరో డిస్ట్రిబ్యూటర్ నయీం ఒడ్డున ఉండటంతో ప్రాణాలు దక్కించుకున్నారు. మరొకరు బందరు వాసి గెల్లి కిశోర్‌కు తీవ్ర అస్వస్థతకుగురై పరిస్థితి విషమంగా ఉంది. ఓ మొబైల్ కంపెనీ భారత్ నుంచి తమ డిస్ట్రిబ్యూటర్లను కుటుంబాలను వియత్నాం ట్రిప్‌కు తీసుకెళ్లింది. మొత్తం 250 మంది ఈ యాత్రకు వెళ్లారు. వీరిలో ఏపీ నుంచి 35, తెలంగాణ నుంచి 40 మంది ఉన్నారు. - మిగతా 2 లో

# సంపాదకీయం

## అవే రోడ్లు.. అవే ప్రమాదాలు!



మన దేశంలో రోడ్లే కల్యాణ మండపాలు, రోడ్లే ఆట స్థలాలు, రోడ్లే పబ్లిక్ పాయిఖానాలు, ఆ దారిలో ఇళ్లున్న వారందరికీ రోడ్లే స్టోర్ రూములు, కిళ్లీ కొట్ల నుంచి కిరాణా కొట్ల వరకు రోడ్లే అన్ని వ్యాపారాలకు ఆవాసాలు. మరి ఇలాంటి దేశంలో సంవత్సరానికి నాలుగు లక్షల యాభై వేల రోడ్డు ప్రమాదాలు జరగటంలో వింతేమీ లేదు.మన దేశంలో ఉత్తరప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు రోడ్డు ప్రమాదాల విషయంలో సంఖ్య రీత్యా మొదటి, రెండో స్థానాల్లో ఉన్నాయి. అలాగని తెలుగు రాష్ట్రాల పరిస్థితి మెరుగ్గా ఏమీ లేదు. 2014--24 సంవత్సరాల మధ్య పదేళ్లలో తెలంగాణలో 2,49,778 ప్రమాదాలు జరగ్గా 86,305 మంది ప్రాణాలు కోల్పోయి, 2,46,174 మంది గాయపడ్డారు. ఇదే కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన 2,43,015 ప్రమాదాల్లో 85,353 మంది మరణించగా, 2,57,023 మంది గాయపడ్డారు. మన దేశపు నగరాల్లో 2024లో ఢిల్లీ 5,573 ప్రమాదాలతో మొదటి స్థానంలో ఉండగా, 3,785 ప్రమాదాలతో మన హైదరాబాద్ మూడో స్థానంలో ఉంది.రాజస్థాన్ (ధిపల్లో) హైవే, బీజాపూర్--హైదరాబాద్ హైవేలపై జరిగిన తీవ్ర ప్రమాదాల సందర్భంగా గత సంవత్సరం జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ వినయ్ బిష్ణోయ్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టి, భారీగా టోల్ ఫీజులు వసూలు చేస్తూ కూడా ఆ హైవేలను సరిగా అభివృద్ధి చేయటం లేదన్న కారణంగా ఆ రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది.ఇంటి మొత్తానికి ఆధారమైన వ్యక్తి వాహన ప్రమాదంలో మరణిస్తేనో, లేక లేక పుట్టి చేతికి అందివచ్చే సమయంలో కొడుకు చనిపోతేనో ఆ కుటుంబం పడే వేదనా, తలకిందులయ్యే ఆశలూ వర్ణనాతీతం! ఈ ప్రమాదాల్లో గాయాలపాలై సుదీర్ఘకాలం ఆసుపత్రుల్లో ఉండాల్సి వస్తే ఆ పేద మధ్యతరగతి కుటుంబాలు ఆస్తులన్నీ అమ్ముకోవాల్సిందే!సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, పిల్లలు విదేశాల్లో ఉండటం, ఉద్యోగుల జీతాలు అకస్మాత్తుగా ఆరంకెల్లోకి పోవటం, పెన్షన్లు కూడా అదే స్థాయిల్లో వుండటం, వస్తు వ్యామోహం... తదితర కారణాల వల్ల మోటారు వాహనాల సంఖ్య జనాభాతో సమానంగా పెరుగుతున్నది. కానీ మరోపక్క వాహనాల నిర్మాణ, భద్రతా ప్రమాణాలన్నీ అవినీతి గాలిలో కొట్టుకుపోతున్నాయి. వాహనాలు నడిపేవారు మద్యం మత్తులో ఉండటం వల్ల, నిద్రలేమి వల్ల, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడటం వల్ల, రోడ్డు భద్రతపై ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ చూపకపోవటం వల్ల... ఈ ప్రమాదాలు ఒక నిరంతర జాడ్యంగా ఉంటున్నాయి. ఎవరి ఇష్టానికి వారు మామూలు బస్సులను స్లీపర్లుగా మార్చుకుని తిప్పుతున్నా కిమ్మనకుండా చోద్యం చూస్తున్న రవాణాశాఖ కారణంగా ఇటీవల స్లీపరు బస్సు దహనాలు ఎక్కువవ్వటం చూస్తూనే ఉన్నాం. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాల నుంచి పిల్లలు వీకెండ్‌లో వస్తున్నారంటే శుక్రవారం రాత్రి తల్లిదండ్రులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు!పైన చెప్పినవన్నీ నాణానికి ఒకవైపు విషయాలే. మరోవైపు మరింత విస్తుగొలిపే వాస్తవం ఏమిటంటే చాలా ప్రమాదాల్లో ప్రమాదానికి కారణమైన వాహనాలకు ఇన్సూరెన్స్ లేకపోవటం వల్ల, డ్రైవర్లకు లైసెన్స్‌లు లేకపోవటం వల్ల ఆ ప్రమాద బాధితులు, చనిపోయిన వారి వారసులు నష్టపరిహారాన్ని పొందలేకపోతున్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ రవాణాశాఖ వైఫల్యమే. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోకుండా ఏ మోటారు వాహనమైనా రోడ్డుపైకి రావటం మోటార్ వాహనాల చట్టం ప్రకారం నేరం. కానీ రవాణాశాఖ వారి పర్మిట్‌లతో ఆ వాహనాలు యథేచ్ఛగా నడుస్తున్నాయి. ఈ విషయంపై ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ నాతో మాట్లాడుతూ "మా పోలీసులు, మీ లాయర్ల వెహికిల్స్‌తో సహా పల్నాడు జిల్లాలో ఏ టూ వీలర్‌కి, ఏ త్రీ వీలర్‌కి, ఏ ట్రాక్టర్‌కీ ఇన్సూరెన్స్‌లు ఉండవు" అన్నాడు. మరో సందర్భంలో ఒక రవాణా శాఖ అధికారిని ఈ విషయంపై ప్రశ్నిస్తే-- "జిల్లాలో డజనుకు పైగా ఉండాల్సిన బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు ఇద్దరు ముగ్గురే ఉన్నారు. ఇక వాహనాల్ని ఏం తనిఖీ చేస్తాం సార్!" అన్నాడు. చివరకు ఇదంతా "చేపా చేపా ఎందుకు ఎండలేదు?" అన్న కథను గుర్తుకు తెస్తుంది.కనుక వాహన ప్రమాదాల విషయంలో నివారణ చర్యలు ఎంత ముఖ్యమో, ప్రమాదాల తరువాత బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం తన బాధ్యత నిర్వహించడమూ అంతే ముఖ్యం. ఇలా జరగకపోతే ఈ అలసత్వానికి కారణమైన ప్రభుత్వ రవాణా శాఖ నష్టపరిహారం చెల్లించేలాగా చట్టాన్నైనా మార్చాలి.

# వియత్నాం విహారయాత్రలో విషాదం

**మొదటిపేజీ తరువాయి -** ట్రిప్‌లో భాగంగా వీరు మూడు పడవల్లో సముద్రంలో విహార యాత్రకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో హాన్ మే రుట్ నుంచి అన్‌థోయ్ పోర్టుకు ఒక స్పీడ్ బోట్ బయల్దేరింది. అందులో 32 మంది భారతీయులు, నలుగురు సిబ్బంది ఉన్నారు.ఈ పడవ తీరానికి 400 దూరంలో ఉండగా సముద్రంలో ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ప్రయాణికులు నీటిలో మునిగిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు.. అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, బోటు పూర్తిగా తలకిందులు కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. అటు అలల ఉద్ధృతి కూడా తీవ్రంగా ఉండటంతో టూరిస్టులను కాపాడటం కష్టంగా మారింది.వీరిలో కొందరిని రెస్క్యూ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారు. మరికొందరు గల్లంతవ్వగా వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగానే బోటు మునిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై వియత్నాంలోని భారత ఎంబసీ స్పందించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపింది. బాధితుల కోసం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది.

**కంట్రోల్‌రూమ్ నెంబర్లు :**


బాధితుల సమాచారం కోసం కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు

హెల్ప్ లైన్లు 084 36 281 7930, 084 91 552 37 14, 084 33 452 0414

వియత్నాం: హనోయ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 084 91 308 9165

ప్రమాదంపై మంత్రి లోకేశ్ ఆరా: వియత్నాంలో జరిగిన బోటు ప్రమాదంపై అక్కడి భారత ఎంబసీ అధికారులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. తక్షణ సాయం అందేలా చూడాలని లోకేశ్ కోరారు. తెలుగు వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందన్నారు. వియత్నాంలో జరిగిన బోటు ప్రమాద ఘటనపై దేశ, రాష్ట్ర ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్? మాట్లాడారు. దిల్లీలోని ఏపి భవన్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బోటు ప్రమాదంలో రాష్ట్రానికి చెందిన వారు ప్రాణాపాయంలో చిక్కుకున్నారన్న సమాచారంపై అధికారులను వివరాలు ఆరా తీశారు. ఏపీ నుంచి విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులు ప్రమాదంలో చిక్కుకున్నట్లు తెలుస్తోందని అధికారులు తెలిపారు. బోటు ప్రమాదంపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయంతో మాట్లాడుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. కేంద్రం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని బాధితులకు సహాయం అందించాలని లోకేశ్ సూచించారు.

# ముంబయిలో పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతం



**మొదటిపేజీ తరువాయి -** వెల్లడించింది.

**కుడి భుజానికి సర్జరీ :** పవన్ కల్యాణ్ గత కొంతకాలంగా భుజాల నొప్పితో బాధపడుతున్నారు. ఇటీవల ఆయనకు వైద్యులు పలు పరీక్షలు నిర్వహించారు. ఆయన రెండు భుజాలకు 'రొటేటర్ కఫ్' గాయాలు ఉన్నట్లు గుర్తించారు. కండరాలు పూర్తిగా చిట్లిపోయాయని నిర్ధారించారు. దీంతో శస్త్రచికిత్స తప్పనిసరి అని వైద్యులు సూచించారు. అయితే రెండు భుజాలకు ఒకేసారి ఆపరేషన్ చేస్తే నొప్పి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అందుకే ప్రస్తుతానికి కుడి భుజానికి మాత్రమే సర్జరీ చేశారు. సుమారు మూడున్నర గంటల పాటు శ్రమించి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. మరో రెండు నెలల వ్యవధిలో ఎడమ భుజానికి రెండో సర్జరీ చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు.

**గాయాలు ఎలా అయ్యాయంటే :** పవన్ కల్యాణ్‌కు ఈ గాయాలు ఒకేసారి అయినవి కావు. గతంలో పవన్ నటించిన బ్లాక్ బస్టర్ 'గబ్బర్ సింగ్' సినిమా షూటింగ్ సమయంలో ఆయనకు తీవ్రమైన దెబ్బలు తగిలాయి. ఆ తర్వాత రాజకీయాల్లో బిజీ అయ్యారు. 2019లో జరిగిన రాయలసీమ జిల్లాల పర్యటనలోనూ ఆయన గాయపడ్డారు. అలాగే ఇటీవలి ఎన్నికల ముందు చేపట్టిన వారాహి యాత్ర సమయంలోనూ అభిమానుల తాకిడికి ఆయనకు గాయాలు అయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో పవన్ ముక్కుకి ఓ చిన్న శస్త్రచికిత్స జరిగింది. ఆ ఆపరేషన్ చేసే సందర్భంలో వైద్యులు పలు పరీక్షలు నిర్వహించారు. అప్పుడే ఆయన భుజాలకు రొటేటర్ కఫ్ గాయాలు ఉన్నట్లు గుర్తించారు.

**'పూర్తి శక్తిని పుంజుకోవాలి' :** పవన్ కల్యాణ్ ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల పలువురు ప్రముఖులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా స్పందించారు. పవన్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ కూడా ప్రత్యేకంగా ట్వీట్ చేశారు. "పవన్ అన్నకు ఆపరేషన్ సాఫీగా జరగాలని కోరుకుంటున్నా. పవన్ అన్న త్వరగా కోలుకోవాలి. సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటూ, ఆయన తన పూర్తి శక్తిని పుంజుకోవాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నా" అని లోకేశ్ పేర్కొన్నారు. పవన్‌కు శస్త్రచికిత్స విజయవంతం అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ పోస్ట్ పెట్టారు. ఆయన త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# ఆస్ట్రేలియా నుంచి తమిళనాడుకు మూడు పురాతన ఆలయ విగ్రహాలు



**మొదటిపేజీ తరువాయి -** సంపదను తిరిగి తీసుకురావడానికి తమిళనాడు 'ఐడల్ వింగ్-సీఐడీ' ఇప్పటికే ప్రక్రియను ప్రారంభించింది. ఇటీవల ప్రధాని మోదీ ఆస్ట్రేలియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని ఆంథోని అల్బనీస్‌తో జరిపిన విస్తృత చర్చల అనంతరం ఈ విగ్రహాల అప్పగింతకు మార్గం సుగమమైంది.తమిళనాడు ఐడల్ వింగ్-సీఐడీ అధికారుల ప్రకారం, కాన్‌బెర్రాలోని 'నేషనల్ గ్యాలరీ ఆఫ్ ఆస్ట్రేలియా' ఈ మూడు విగ్రహాలను అధికారికంగా అప్పగిం చునుంది.ఇండియాకు వస్తున్న విగ్రహాల్లో తిరువారూర్ జిల్లా కడువంకుడి గ్రామంలోని 'అరుల్మిగు కైలాసనాథర్ ఆలయానికి' చెందిన 'త్రిశూల మంగళ కాళి' విగ్రహం ఒకటి. ఇది 46 సెం.మీ ఎత్తు, 29 సెం.మీ వెడల్పు కలిగిన కాంస్య విగ్రహం. దీని విలువ సుమారు 1,90,000 యూరోలు (అంటే దాదాపు రూ. 2 కోట్లు) ఉంటుందని అంచనా. మరొకటి రాతి నంది విగ్రహం. ఇది 80.5 సెం.మీ ఎత్తు, 110.5 సెం.మీ వెడల్పు ఉంటుంది. దీని విలువ సుమారు 4,50,000 అమెరికన్ డాలర్లు (దాదాపు రూ. 4 కోట్లు) ఉంటుందని అంచనా.ఇక, మూడోది తంజావూరు జిల్లా కుంభకోణం తాలూకాలోని మానంబాడి గ్రామంలో ఉన్న 'అరుల్మిగు నాగనాథస్వామి ఆలయానికి' చెందిన ఆరు ముఖాలు కలిగిన సుబ్రహ్మణ్య స్వామి విగ్రహం. ఈ విగ్రహం 130 సెం.మీ ఎత్తు, 110 సెం.మీ వెడల్పు కలిగి ఉంటుంది. దీని విలువ సుమారు 1,80,000 యూరోలు (దాదాపు రూ. 2 కోట్లు) ఉంటుందని అంచనా.అయితే, ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రాలో ఉన్న నేషనల్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్‌లో తమిళనాడులోని ఆలయాల్లో చోరీకి గురైన పురాతన విగ్రహాలు ఉన్నట్లు రాష్ట్ర విగ్రహాల అక్రమ రవాణా నియంత్రణ విభాగానికి చెందిన పోలీసులకి సమాచారం అందింది. దీంతో ఆయా విభాగం అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు 2016లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హెలికాప్టర్ ఆపితే.. రైల్లో వస్తారు

**మొదటిపేజీ తరువాయి -** బువ్వనపల్లిలో జరిగిన ఆక్వా రైతుల ఆత్మీయ సమావేశంలో పేర్ని నాని పాల్గొని మాట్లాడారు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో ఆక్వా రైతాంగం తీవ్రమైన కష్టాల్లో ఉన్నప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్ని నాని మండిపడ్డారు. ఆక్వా మేత ధరలు ఆకాశాన్నంటుతున్నా వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. మేత కంపెనీల యాజమాన్యాలు, పాలకులు చేతులు కలపడం వల్లే పెట్టుబడి వ్యయం పెరిగిపోయి రైతులు భారీ నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆరోపించారు.ఆక్వా రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు జులై 15వ తేదీన జగన్ భీమవరం రావడం ఖాయమైందని పేర్ని నాని వెల్లడించారు. ఈ పర్యటనను ఫ్లాప్ చేయడానికి లేదా అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, కుతంత్రాలు చేసినా జగన్ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు."కూటమి ప్రభుత్వం హెలిప్యాడ్‌కు అనుమతులు నిరాకరిస్తే నిరాకరించుకోవచ్చు. జగన్ అవసరమైతే సామాన్యుడిలా రైల్లో ప్రయాణించి అయినా సరే ఇక్కడికి చేరుకుంటారు. రైతులను కలిసి వారి సమస్యలపై ప్రభుత్వం దిగివచ్చేలా పోరాడుతారు" అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని, లేదంటే ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# తిరుమలకు పోటెత్తిన భక్తులు

**మొదటిపేజీ తరువాయి -** చేసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు సూచిస్తున్నారు. 73,265 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 39,690 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీవారి హుండీ ద్వారా రూ. 4.26 కోట్ల ఆదాయం లభించగా, 4.09 లక్షల లడ్డూలను విక్రయించారు. దాదాపు 2.98 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. వైద్య కేంద్రాల్లో 3,899 మందికి చికిత్స అందించినట్లు టీటీడీ వెల్లడించింది.

# ప్రపంచ వాయుసేనల్లో భారత్‌కు 3వ స్థానం

**మొదటిపేజీ తరువాయి -** నిలిచినట్లవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. డబ్ల్యుడీఎంఎంఏ 'ట్రూ వాల్యూ రేటింగ్' (టీవీఆర్) ఆధారంగా ఈ ర్యాంకులను కేటాయించింది. ఇందులో భారత వాయుసేన 69.4 పాయింట్ల స్కోరు సాధించగా, చైనా వాయుసేన 63.8 స్కోరుతో వెనుకంజలో ఉంది. కేవలం విమానాల సంఖ్యనే కాకుండా వాటి సాంకేతిక సామర్థ్యం, పైలట్ల శిక్షణ, లాజిస్టిక్స్, భవిష్యత్ ప్రణాళికలు, ఆధునికీకరణ వంటి కీలక అంశాలను డబ్ల్యుడీఎంఎంఏ పరిగణనలోకి తీసుకుంది. భారత వాయుసేన వద్ద సుమారు 1,716 విమానాలు ఉన్నాయి. ఇందులో ఫైటర్ జెట్లు, హెలికాప్టర్లు, రవాణా విమానాలు సమతూకంలో ఉండటం వల్లే చైనా కంటే మెరుగైన ర్యాంకు లభించింది.అయితే, భారత వాయుసేన ముందు ప్రస్తుతం కొన్ని సవాళ్లు ఉన్నాయి. దేశ రక్షణకు అవసరమైన 42 ఫైటర్ స్క్వాడ్రన్లకు బదులుగా ప్రస్తుతం 29 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ లోటును భర్తీ చేసేందుకు 180 తేజస్ ఎంకే-1ఏ యుద్ధ విమానాల కొనుగోలుతో పాటు, స్వదేశీ పరిజ్ఞానంతో యుద్ధ విమానాల తయారీని ప్రభుత్వం వేగవంతం చేస్తోంది.


# రైతాంగాన్ని రేవంత్ నిలువునా ముంచేస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణలో సాగునీటి సంక్షోభం, కాళేశ్వరం ప్రాజెక్టు నీటి ఎత్తిపోతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా విరుచుకు పడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించిన కేటీఆర్ మాట్లాడుతూ రాజకీయ కక్షతో సీఎం రేవంత్ రెడ్డి రైతాంగాన్ని నిలువునా ముంచేస్తున్నారని మండిపడ్డారు.రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ఇచ్చిన నివేదికను చూసి సీఎం సోయి తెచ్చుకోవాలని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చని ఫోరం సూచించిందని తెలిపారు. ప్రస్తుతం కన్నెపల్లి వద్ద 96.79 మీటర్ల నీటి ప్రవాహం ఉందని చెప్పారు. 94 మీటర్ల లభ్యత వద్దే పంపులు ఆన్ చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారన్నారని... ఈ లెక్కన నీటిని పంప్ చేయవచ్చని అన్నారు.ఎల్ నినో ప్రభావం ఉన్నా ఈ ప్రవాహం మరో 100 రోజులు కొనసాగుతుందని... రోజుకు 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తే గోదావరి బేసిన్‌లోని అన్ని జలాశయాలను నింపి తెలంగాణను సస్యశ్యామలం చేయవచ్చని కేటీఆర్ వివరించారు. కానీ రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయాలనే కుట్రతో నీళ్లివ్వడం లేదని ఆరోపించారు. 'ఇది కాలం తెచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరవు' అని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలన కొనసాగితే కాంగ్రెస్‌కు 117 సీట్లు కాదు కదా... 7 సీట్లు కూడా రావని హెచ్చరించారు.

# పునరుద్ధరణ పూర్తయ్యే వరకు గేట్లు తెరిచే ఉంచాలి

**మొదటిపేజీ తరువాయి -** తదుపరి చర్యలు చేపడతామని వివరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, లోపభూయిష్టమైన ప్రణాళికల వల్లే ప్రాజెక్టుకు ఈ దుస్థితి దాపురించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. భద్రాచలం వంటి ప్రాంతాలు ముంపునకు గురయ్యేలా నీటిని ఎత్తిపోసే ప్రసక్తే లేదని, ప్రజల భద్రతకు, ప్రభుత్వ వనరులకు నష్టం కలగకుండా ప్రాజెక్టును పునరుద్ధరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# తెలంగాణ బుల్లెట్ ట్రైన్ హబ్‌గా అవతరించబోతోంది




**మొదటిపేజీ తరువాయి -** దేశంలోనే ఒక పెద్ద బుల్లెట్ ట్రైన్ హబ్‌గా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విప్లవాత్మక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయాలు ఊహించని విధంగా తగ్గిపోతాయన్నారు.ముఖ్యంగా, హైదరాబాద్ నగరవాసులకు ఈ రైళ్లతో ప్రయాణ కష్టాలు పూర్తిగా తీరిపోనున్నాయి. బుల్లెట్ రైలు ఎక్కితే హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం ఒక గంట పది నిమిషాల్లోనే చేరుకోవచ్చని రైల్వే మంత్రి వివరించారు. అలాగే వ్యాపార రాజధాని ముంబైకి రెండు గంటల ఇరవై నిమిషాలు, అటు చెన్నై నగరానికి కేవలం రెండు గంటల్లోనే దూసుకుపోవచ్చని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ దేశ రవాణా రంగంలోనే ఒక మైలురా యిగా నిలిచిపోతుందన్నారు.ఇదే గ్యాప్‌లో ఈ ప్రాజెక్టుల క్రెడిట్ కోసం కొందరు పాకులాడుతున్నారంటూ విపక్షాలపై మంత్రి మండిపడ్డారు. దీని పూర్తి క్రెడిట్ ప్రధాని మోదీకే దక్కుతుందని, గత యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో కేవలం రూ. 800 కోట్లు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం ఒక్క తెలంగాణకే ఏకంగా రూ. 5000 కోట్ల రైల్వే నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. ఈ నిధుల వరద వల్లే రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయనిస్పష్టం చేశారు.

# రంగారెడ్డి జిల్లా హత్యలపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి



**మొదటిపేజీ తరువాయి -** మాట్లాడి సమాచారం సేకరించారు. నిందితుడిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు తక్షణం సహాయం అందించాలని, మానసిక-సామాజిక తోడ్పాటు కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను సూచించారు.మహిళలు, పిల్లల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని సీతక్క హెచ్చరించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు.కేసు వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాలగూడలో జరిగిన దారుణ హత్యల వెనుక పోక్సో కేసు కక్ష ఉందని పోలీసు దర్యాప్తు వెల్లడైంది. నిందితుడు రాజ్‌కుమార్ (28) తనపై పోక్సో కేసు నమోదు చేసి జైలు పంపిన బాలిక, ఆమె తల్లి, నానమ్మను కత్తితో నరికి చంపాడు. అనంతరం తన భార్య సరిత (పార్వతి సరిత), 3 ఏళ్ల కుమార్తె, 2 ఏళ్ల కుమారుడిని కూడా కిరాతకంగా హత్య చేశాడు. ఈ ఘోర ఉదంతంలో మొత్తం ఆరుగురు మృతి చెందారు. గత మే 16న బాలికను వేధించాడని ఆమె తల్లి ఫిర్యాదు చేయగా, పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి మే 26న రాజ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. శుక్రవారం బెయిల్‌పై విడుదలైన వెంటనే ఈ దారుణం చేశాడని పోలీసులు తెలిపారు.

# ఒక్క చుక్క మద్యం ముట్టకుండా భారత్ గర్వించేలా 'రమ్' సామ్రాజ్యాన్ని ఏలాడు!

**'ఓల్డ్ మాంక్' బ్రాండ్‌ను శిఖరాగ్రానికి చేర్చిన కపిల్ మోహన్ మద్యం ముట్టని వైనం**

**ప్రకటనలు లేకుండా కేవలం మౌత్ టాక్‌తోనే బ్రాండ్ విజయవంతం**

**దీని అసలు సృష్టికర్త కపిల్ మోహన్ సోదరుడు వేద్ రతన్ మోహన్**

**భారతీయులకు ఇది కేవలం పానీయం కాదు.. జ్ఞాపకాలతో ముడిపడిన ఎమోషన్**

**వ్యాపారంలో విశిష్ట కృషికి కపిల్ మోహన్‌కు 'పద్మశ్రీ' పురస్కారం**

భారతదేశంలో 'ఓల్డ్ మాంక్' రమ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కొన్ని తరాలుగా ఇది కేవలం ఒక పానీయంలా కాకుండా, స్నేహానికి, జ్ఞాపకాలకు ప్రతీకగా నిలిచిపోయింది. ఎలాంటి ఆర్భాటమైన ప్రకటనలు, సెలబ్రిటీ ప్రచారాలు లేకుండానే కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఈ కల్ట్ క్లాసిక్ బ్రాండ్ వెనుక ఆసక్తికరమైన, ఆశ్చర్యపరిచే నిజాలు ఉన్నాయి. ముఖ్యంగా, ఈ రమ్ సామ్రాజ్యాన్ని శిఖరాగ్రానికి చేర్చిన వ్యక్తి జీవితంలో ఒక్క చుక్క కూడా మద్యం ముట్టని వ్యక్తి కావడం ఈ కథలోని అసలైన విశేషం.

### ఓల్డ్ మాంక్ పుట్టుక.. సృష్టికర్త ఎవరు?

చాలామంది ఓల్డ్ మాంక్ సృష్టికర్త బ్రిగేడియర్ కపిల్ మోహన్ అని భావిస్తారు. కానీ, నిజానికి ఈ డార్క్ రమ్‌ను ప్రపంచానికి పరిచయం చేసింది ఆయన అన్నగారైన కల్నల్ వేద్ రతన్ మోహన్. 1954లో ఐరోపా పర్యటనకు వెళ్లిన ఆయన, అక్కడి బెనెడిక్టైన్ సన్యాసులు (వీశీఅఎం) ప్రత్యేక పద్ధతిలో తయారుచేసే లిక్కర్ల పట్ల ఆకర్షితులయ్యారు. వారి నైపుణ్యానికి, నిరాడంబరతకు నివాళిగా, ఓక్ చెక్క పీపాలలో ఏడేళ్ల పాటు నిల్వ ఉంచిన డార్క్ రమ్‌ను సృష్టించారు. ఆ సన్యాసుల స్ఫూర్తితోనే దీనికి 'ఓల్డ్ మాంక్' అని పేరు పెట్టారు. ఇక బాటిల్‌పై కనిపించే నవ్వు ముఖం, కంపెనీ పూర్వ యజమాని హెచ్.జి. మీకిన్‌ది అని చెబుతారు.

### మద్యం ముట్టని సామ్రాట్.. కపిల్ మోహన్

1973లో వేద్ రతన్ మోహన్ ఆకస్మికంగా మరణించడంతో, ఆయన తమ్ముడు, ఆర్మీ అధికారి అయిన బ్రిగేడియర్ కపిల్ మోహన్ 'మోహన్ మీకిన్ లిమిటెడ్' బాధ్యతలు స్వీకరించారు. భారత సైన్యంలో విశిష్ట సేవా మెడల్ అందుకున్న ఆయన, పూర్తి క్రమశిక్షణతో వ్యాపారంలోకి అడుగుపెట్టారు. ఆయన నాయకత్వంలోనే ఓల్డ్ మాంక్ దేశవ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగానూ ఖ్యాతి గడించింది. ఆశ్చర్యకరంగా, కపిల్ మోహన్ జీవితాంతం మద్యం ముట్టలేదు. ఆయన వ్యక్తిగతంగా టీ ప్రియుడు.

### ప్రకటనలు లేకుండానే అప్రతిహత విజయం

కపిల్ మోహన్ అనుసరించిన వ్యాపార వ్యూహం ఇప్పటికీ కార్పొరేట్ ప్రపంచానికి ఒక పాఠం లాంటిది. ఆయన ఓల్డ్ మాంక్ కోసం ఒక్క ప్రకటన కూడా ఇవ్వలేదు. ఉత్పత్తి నాణ్యతగా ఉంటే, దాని రుచే వినియోగదారులను ఆకర్షిస్తుందని, ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని ఆయన బలంగా నమ్మేవారు. 'మౌత్ టాక్' (ఒకరి నుంచి ఒకరికి తెలియడం) ద్వారానే ఈ బ్రాండ్ విజయవంతమైంది. ముఖ్యంగా, ఆర్మీ క్యాంటీన్ల ద్వారా సైనికులకు చేరువైన ఓల్డ్ మాంక్, వారి ద్వారా దేశంలోని ప్రతీ మూలకు పాకింది. ముఖ్యంగా యువతకు ఇది ఒక కల్ట్‌గా మారిపోయింది.




### ఒక ఎమోషన్.. ఒక లెగసీ

2000వ దశకంలో బకార్డీ వంటి విదేశీ బ్రాండ్ల పోటీ పెరిగినా, ఓల్డ్ మాంక్ తన స్థానాన్ని పదిలంగా కాపాడుకుంది. చాలా మంది భారతీయులకు ఇది కేవలం ఒక డ్రింక్ కాదు. అదొక ఎమోషన్. స్నేహితులతో గడిపిన క్షణాలు, కబుర్లు, పాత జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక మధురమైన అనుభూతి. మద్యం వ్యాపారాన్ని అత్యంత నైతిక విలువలతో నడిపిన కపిల్ మోహన్‌ను భారత ప్రభుత్వం 2010లో 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. ఆయన 2018లో కన్నుమూసేనాటికి, ఓల్డ్ మాంక్ బ్రాండ్‌ను అమెరికా, రష్యా, జపాన్ సహా 50కి పైగా దేశాలకు విస్తరింపజేశారు. ఒక ఉత్పత్తికి నాణ్యతే అసలైన ప్రచారం అని నిరూపించిన ఆయన, ఓల్డ్ మాంక్ రూపంలో చిరస్థాయిగా నిలిచిపోయారు.

RNI TGTEL/25/A5065

## పోడు రైతుల సమస్యపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హామీ..

## చరవాణిలో కృతజ్ఞతలు తెలిపిన మూడు పంచాయతీల రైతులు

ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే హామీ

చరవాణిలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మూడు పంచాయతీల రైతులు

ఎస్‌డిఎల్‌సి ఆమోద ప్రక్రియ వేగవంతానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే భరోసా



**చంద్రుగొండ, జూలై 11( వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల రైతు వేదికలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ టెలికాన్ఫరెన్స్ సందర్భంగా గుట్టగూడెం, చౌటిగూడెం, మంగలిగుట్ట గ్రామాలకు చెందిన సుమారు 250 మంది పోడు రైతులు తమ పట్టాలు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జహీరుద్దీన్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సంబంధిత అధికారులతో మాట్లాడి రాణూజ ఆమోద ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు మూడు పంచాయతీల రైతులు చరవాణి ద్వారా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రావికంపాడులో ఎస్ఐఆర్ నమోదు ప్రచారం..

ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ

బిఎల్ఎ,బిఎల్‌వో లతో కలిసి ఇంటింటికీ వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

ఓటర్లకు ఫారాలు అందజేసి నమోదు విధానంపై అవగాహన



**చంద్రుగొండ, జూలై 11: (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం నిర్వహించారు. బూత్‌ల వారీగా BLA,BLO ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని ఎలా నింపాలో వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దీ=రా అధ్యక్షుడు రేగా కాంతా రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ ఇన్‌చార్జ్ తక్కెళ్లపల్లి రవీందర్, మచ్చా నాగేశ్వ రావు తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే గానుగపాడు సొసైటీ వైస్ చైర్మన్ భూపతి ధన లక్ష్మి, భూపతి శ్రీనివాసరావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, BRS బీసీ సెల్ నాయ కులు, యాదవ సంఘం నాయకులు గాలం నరేష్, జీవన్‌తో పాటు పలువురు ఓటర్లు కార్య క్రమం లో పాల్గొన్నారు. SIR నమోదు తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి - బండి రమేష్



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ రోడ్ నెం. 4 మరియు మోతీనగర్ డివిజన్, అవంతినగర్ ప్రాంతాల్లో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మరియు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏ సభ్యులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, ఏ ఒక్కరూ ఓటు హక్కును కోల్పోకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ శ్రేణులంతా ప్రజలకు అందుబాటులో ఉండి, ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ బాబు, రాఘవేందర్, శ్రీనివాస్, మన్నె గోపాల్ చౌదరి, రాజేష్, అరవింద్, దినేష్, గంధం రాజు, బాబ్జి, తూము మనోజ్, మక్దూం, శివ చౌదరి, బచ్చు మళ్ళీ, సంధ్య, సుజాత, వాణితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఓటరు నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: వెంకటేష్ గౌడ్



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా భాగస్వామి కావాలని వెంకటేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలకమని పేర్కొన్నారు.

**ప్రధానాంశాలు: పూర్తి వివరాలు:** బి.ఎల్.ఓ లు అందజేసే ఫారమ్‌లలో తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలి. నకిలీ ఓట్ల తొలగింపు: ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి, నకిలీ ఓట్లను తొలగించేందుకు బి.ఎల్.ఓలు పారదర్శకంగా కృషి చేయాలని ఆదేశించారు. అవగాహన: స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, కాలనీ ప్రెసిడెంట్ పి.రత్న ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఎమ్.బాబురావు, ప్రధాన కార్యదర్శి ఎమ్.యాదిరెడ్డి, కె.వెంకటరావు, ఎస్.రామనాథము, కె.రామకోటేశ్వర రావు, ఎస్.హనుమంత రాజు, వి.రామ మోహన్ రావు తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక స్వామి సేవలో వడ్డేపల్లి రాజేశ్వరరావు



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** కూకట్‌పల్లిలోని శ్రీ రంగనాయక స్వామి దేవస్థానంలో శనివారం జరిగిన ప్రత్యేక పూజలు మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన, స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాటా ్లడుతూ.. అన్నదానం మహాదానమని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి సేవలో పాలుపంచుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఆలయానికి విచ్చేసిన రాజేశ్వరరావును అర్చకులు వేదమంత్రోచరణలతో ఆశీర్వదించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలతో వెట్టి చాకిరీ సరికాదు..

బీఎల్ఓ విధుల నుంచి వెంటనే మినహాయించాలి

ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూతపడుతున్న అంగన్వాడీ కేంద్రాలు

నేటి నుంచి సమస్యలపై పాదయాత్ర ప్రారంభం

డిమాండ్లు నెరవేర్చకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తాం

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్




**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 11 (వార్త సంధ్య) :** చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషిస్తూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలపై ప్రభుత్వం అదనపు పనుల భారాన్ని మోపుతూ వెట్టి చాకిరీ చేయించడం అత్యంత దురదృష్టకరమని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వమే వాటిని నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. శనివారం భద్రాచలంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోనె మనణితో కలిసి ఆయన మాట్లాడారు. నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలు తీవ్రమైన సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహార పంపిణీ, గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణ వంటి అత్యంత కీలక బాధ్యతలను నిర్వహిస్తున్న అంగన్వాడీ సిబ్బందికి కనీస వేతనాలు కూడా అందకపోవడం బాధాకరమన్నారు. ఒకవైపు తక్కువ వేతనాలు, మరోవైపు అధికారుల అదనపు పనుల ఒత్తిడి కారణంగా సిబ్బంది తీవ్ర మానసిక, శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

### బీఎల్ఓ విధులతో కేంద్రాల నిర్వహణ దెబ్బ :

అంగన్వాడీ టీచర్లకు బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) విధులు అప్పగించడం వల్ల కేంద్రాల నిర్వహణ పూర్తిగా దెబ్బతింటోందని నరాటి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఓటరు జాబితాల సవరణ, ఇంటింటి సర్వేలు, ఇతర ఎన్నికల విధుల పేరుతో వారిని రోజుల తరబడి కేంద్రాలకు దూరంగా ఉంచుతున్నారని అన్నారు. దీంతో చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహారం, విద్యా కార్యక్రమాలు, గర్భిణులు, బాలింతలకు అందాల్సిన సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ సిబ్బందిని వెంటనే బీఎల్ఓ విధుల నుంచి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూతపడుతున్న కేంద్రాలు :

అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అవసరమైన మౌలిక వసతులు లేకపోవడం, సిబ్బందిపై అదనపు పనుల భారం పెరగడం వల్ల అనేక కేంద్రాలు నిర్వీర్యమవుతున్నాయని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో అనేక అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### ఎన్నికల హామీలు అమలు చేయాలి :

ఎన్నికల సమ యంలో అంగన్వాడీ ఉద్యో గులకు అనేక హామీలు ఇచ్చిన ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తి గా విస్మరించిందని నరాటి ప్రసాద్ విమ ర్శించారు. నెలకు రూ.18 వేల వేతనం అమలు చేయడం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చడం, ఉద్యోగ భద్రత కల్పించడం, పదవీ విరమణ ప్రయోజనాలు అందించడం, పెండింగ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం వంటి హామీలను ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల, రాజకీయ నాయకుల వేధింపులను అరికట్టాలని కూడా కోరారు.

### నేటి నుంచి పాదయాత్ర.. ఉద్యమం ఉధృతం :

అంగన్వాడీల సమస్యలను ప్రజలకు తెలియజేయడంతో పాటు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నేటి నుంచి పాదయాత్ర చేపడుతున్నట్లు నరాటి ప్రసాద్ ప్రకటించారు. గ్రామ గ్రామానికి వెళ్లి అంగన్వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి బలమైన పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్, వేల్పుల మల్లికార్జున్, మండల రాజు, రత్నకుమారి, చిన్నారి, కంభంమెట్టు శ్రీనివాస్, మా రెడ్డి శివాజీ, ఎస్వీఎస్ నాయుడు, మీసాల భాస్కరరావు, భద్రాద్రి వెంకటేశ్వరరావు, మహేష్, గుంజ రామారావు, సత్తినేడు సాయిరాం, రుద్ర బ్రదర్స్, చింతల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భరోసా యాత్రకు ఈనెల 13న శ్రీకారం

హాజరు కానున్న మంత్రి కిషన్ రెడ్డి,

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

సింగరేణి కార్మికులు, కుటుంబ సభ్యులు భారీగా

పాల్గొనాలి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 11 (వార్త సంధ్య) :** సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనే సందేశంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 13న నిర్వహించనున్న "సింగరేణి భరోసా యాత్ర ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహిస్తున్న ఈ యాత్రలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు, రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేయడం, కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యమన్నారు. తాటిచెర్ల బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం ద్వారా ప్రభుత్వ రంగ సంస్థను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటిందని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం అవసరమైన ప్రతి అంశంలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని, సంస్థలో పనిచేస్తున్న సుమారు 40 వేల మంది కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. గతంలో స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో కూడా సింగరేణికి కేంద్రం పూర్తి స్థాయిలో సహకరించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి నాయకత్వంలో కూడా అదే స్థాయిలో సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. తెలంగాణ లోని బీజేపీకి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు కూడా కొత్తగూడెం పర్యటనలో పాల్గొంటారని వెల్లడించారు. ఈ యాత్రను విజ యవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి భూక్య రవి నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్.కె. రెహమతుల్లా, జిల్లా మీడియా కన్వీనర్ రామారావు, ఆత్మనిర్భర్ భారత్ జిల్లా కన్వీనర్ గొడుగు శ్రీధర్ యాదవ్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండల అధ్యక్షులు నవీన్, బలగం శ్రీధర్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్ పాలనలో 'ఏఐ' విప్లవం ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక శిక్షణ

డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణను దేశానికే

ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం ముందడుగు

ప్రణాళిక శాఖ, టీజీ మ్యాథ్ తో కలిసి 'ఏఐ అప్‌స్కిల్లింగ్' కార్యక్రమం

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 11 :** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, భవిష్యత్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. పరిపాలనా సంస్కరణల్లో భాగంగా, ప్రభుత్వ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు చేరవేసే లక్ష్యంతో అత్యాధునిక 'కృత్రిమ మేధస్సు' సాంకేతికత ను ప్రభుత్వ యంత్రాంగంలోకి ప్రవేశపెట్టేందుకు శ్రీకారం చుట్టింది. రేపటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, నేడే బలమైన పునాదులు వేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగు తోంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దూర దృష్టితో, ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 'టీజీ మ్యాథ్' భాగస్వామ్యంతో ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులకు 'ఏఐ అప్‌స్కిల్లింగ్' 'కెపాసిటీ బిల్డింగ్' కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా అధికారులకు ప్రాక్టికల్ ఏఐ జనరేటివ్ ఏఐ అంశాలపై ప్రత్యక్ష శిక్షణతో పాటు సమగ్ర అవగాహన కల్పించనున్నారు. తద్వారా ప్రభుత్వ సేవలను డిజిటల్ గవర్నెన్స్ ద్వారా మరింత మెరుగ్గా ప్రజలకు అందించడమే కాకుండా, పరిపాలనలో ఏఐని గేమ్‌చేంజర్‌గా మార్చాలని ప్రభుత్వం భావి స్తోంది. భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక సంస్థే ఈ 'టీజీ మ్యాథ్'. ఇది భారతదేశంలోని ప్రముఖ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా గుర్తింపు పొందింది. ప్రణాళిక శాఖతో కలిసి పనిచేస్తున్న ఈ సంస్థ, రాష్ట్రంలో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే 180కి పైగా ఏఐ స్టార్టప్‌లకు అండగా నిలుస్తూ, వినూత్న ఆలోచనలను ఆర్థిక వ్యవస్థకు, సామాజిక ప్రయోజనాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతోంది. పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని విస్తరించడం, బాధ్యతాయుతమైన ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడం టీజీ మ్యాథ్ ప్రధాన లక్ష్యాలు. ఏఐ రంగంలో తెలంగాణను దేశంలోనే ముందంజలో ఉంచ డమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ శిక్షణా కార్యక్రమం కేవలం నైపుణ్యాల పెంపుకే పరిమితం కాకుండా, డిజిటల్ గవర్నెన్స్‌లో దేశానికే తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగుగా నిలుస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఈ ప్రయత్నాలు భవిష్యత్ పాలనలో ఏఐ వినియోగాన్ని మరింత విస్తరించి, ప్రజలకు మెరుగైన ఫలితాలను అందిస్తాయని ఆశిస్తోంది.

# హైదరాబాద్ లోని హోటల్ సెంట్రల్ కోర్ట్ లకిడికపూల్ లో మూసి ప్రాజెక్ట్ దానికి సంబంధించిన అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 11.:** కపిలవాయి దిలీప్ కుమార్ ఈ కార్యక్రమానికి(టిఆర్ఎల్ డి) అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటెల రాజేందర్ , ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ ప్రొఫెసర్ హర గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో ట్రై కార్ మాజీ చైర్మన్ బెల్లయ్య నాయక్, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్, ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి, మన్నారం నాగరాజు, కర్నాటి మనోహర్ ,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ తాళకెళ్ళపల్లి రవీందర్ మాట్లాడుతూ లక్ష యాభై వేల కోట్ల అంచనా వ్యాయంతో కూడిన ప్రాజెక్టును జీతాలు పెన్షన్లు కూడా సకాలంలో ఇవ్వాలని ప్రభుత్వం ఎలా చెబుతుందని ప్రశ్నించారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకు అసలు పబ్లిక్ హియరింగ్ నిర్వహించలేదని ఇక నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని ఎలా విశ్వసించగలమని అన్నారు ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఊరిలో మైసమ్మలు మిగిలి కట్టలు చెరువులు మాయమైపోయారని ఒకప్పుడు వరదలతో ప్రవహించిన మూసి నది నేడు మురికి కుంపగా మారిందని అన్నారు. తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సోషల్ ట్రీట్మెంట్ ప్లాంట్లు విరివిరిగా నెలకొల్పాలని, పారిశ్రామిక వ్యర్థాలు నదులోకి వదలకూడదని అభిప్రాయపడ్డారు. అన్నారం నాగరాజు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ లోని మలక్పేట్ చెందిన 103 ఎకరాలను మూసి నిర్వహితులకు కేటాయించింది అక్కడ వర్టికల్ స్ట్రక్చర్ నిర్మించి అందరికీ పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు







మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ అందరూ మూసి పునర్జీవ ప్రాజెక్టు స్వాగతిస్తున్నప్పటికీ రిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లేకుండా ఈ ప్రాజెక్టు సాధ్యసాధ్యాలపై చర్చించడం కష్టమని అన్నారు ట్రై కార్ మాజీ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ నిర్వాసితులకు ఆశ్రయం కల్పించకుండా సరైన నష్టపరిహారం ఇవ్వకుండా ఈ ప్రాజెక్టును గ్రౌండ్ చేయవద్దని అన్నారు కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ ఈ సమావేశంలో నిపుణులు వెలిబుచ్చిన అభిప్రాయాలు అన్నింటిని క్రోడీకరించి ముఖ్యమంత్రికి నివేదిస్తామని చెప్పారు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తన మల్కాజిగిరి నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల్లో మూసి బాధితులు ఉన్నారని వారు ఆక్రందనలు సమస్యలకు సరైన పరిష్కారం చూపించిన తర్వాతనే ప్రభుత్వం మూసి పై గాని హైడ్రా పై గాని ముందుకు సాగాలని ప్రజల సంక్షేమాన్ని ఉద్దేశించని ఏ అభివృద్ధి అయినా వ్యర్థమే అని అన్నారు కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ నిర్వాసితుల పునరావాసం సరియైన నష్టపరిహారం వివిధ ప్రజా సంఘాలు లేవనెత్తిన సందేహాలను వృత్తి అనంతరమే ప్రభుత్వం మూసి ప్రాజెక్టును చేపట్టాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ తన చిన్నతనంలో నడుము దాకా మూసిలో నీళ్లు ఉండేవని ఇప్పుడు పారిశ్రామిక వ్యర్థాలు డ్రైనేజీ నీరు తప్ప మూసిలో ప్రవాహమే లేదని అన్నారు పారిశ్రామిక వ్యర్థాలను అరికట్టడం మరిన్ని ఎస్టిపి ప్లాంట్లు ఏర్పాటు చేసి మూసిని శుద్ధి చేయడం డ్రైనేజీ ఇంట్లోనూ అడ్డుకోవడం క్యాచ్మెంట్ ఏరియాను పునరుద్ధించడం నిర్వాసితులకు పునరావాసం కల్పించడం వంటి అంశాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణించాలని సూచించారు ఇటీవల కాలంలో టిఆర్ఎస్ నిర్వహించిన ఫ్యూచర్ సిటీ హైడ్రా మూసి పునరుద్ధరణ అంశాలపై వివిధ వర్గాల అభిప్రాయాలను క్రోడీకరించి ముఖ్యమంత్రి ని నివేదికలతో కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఓంకార్ కార్యదర్శి నరసింహారావు ప్రధాన కార్యదర్శి రిషబ్ జైన్ ప్రధాన కార్యదర్శి గిరి కుందే కోశాధికారి బుల్లెట్ వెంకన్న రాజకుమార్ రాష్ట్ర యువజన అధ్యక్షులు కోటేశ్వర్ శ్రీనివాస్ విక్రమ్ బేగ్ కిరణ్ మల్లేష్ గౌడ్ మాదు సత్యం గౌడ్ కర్నాటి మనోహర్ రాంప్రసాద్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జనగాం జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తదితర రాష్ట్ర నాయకులు, మేధావులు పాల్గొన్నారు

## చంద్రుగొండలో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీజేపీ శ్రేణులు



**చంద్రుగొండ ప్రతినిధి, జూలై 11: (వార్త సంధ్య) :** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని చంద్రుగొండ మండలంలో బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో చంద్రుగొండలో కూడా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లమోతు రఘుపతిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బోగి కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రాజేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు కుక్కడపు రామారావు, బీజేవైఎం మండల అధ్యక్షుడు మరకాల రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాంబాబు నాయక్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు పెద్దిన్ని సతీష్, రాయల చంద్రరావు, ఇస్లావత్ రవి, చేగురి విజయ్, భాస్కర్, శ్రీను తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నా ఫారం ఇంకా అందలేదు 'సర్'

**గందరగోళంగా ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ ప్రక్రియ**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గందరగోళంగా సర్ ప్రక్రియ**

**90 శాతం పైగా ఎన్యూమరేషన్ ఫారాలు అందించామంటున్న బీఎల్‌వోలు**

**చాలా మందికి ఫారాలు అందక ఇబ్బందులు పడుతున్న ఓటర్లు**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సర్ ప్రక్రియ గందరగోళంగా సాగుతోంది. 90 శాతానికి పైగా ఎన్యూమరేషన్ ఫారాలు అందించామని బీఎల్‌వోలు చెబుతున్నా, చాలా మంది ఓటర్లు ఫారాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఫారాలు తీసుకున్న ఓటర్లు సైతం వివరాలు నింపి ఇచ్చేందుకు వెనకాడుతున్నారు. 2002 సమాచారం అందుబాటులో లేకపోవడం, ఇచ్చే వివరాల్లో తప్పులుంటే ఓటు గల్లంతవుతుందన్న భయం వెరసి నింపిన ఫారాలు బీఎల్‌వోలకు చేరడం లేదు. దీంతో డిజిటలైజేషన్ ప్రక్రియ ఆలస్యమవుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 30 లక్షల మంది ఓటర్లున్నారు. వారందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందించే ప్రక్రియ దాదాపు పూర్తైందని గణాంకాలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. చాలా మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అంతకు ముందు ఓ ఇంట్లో అద్దెకు ఉండి, ప్రస్తుతం వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఓటర్లకు ఫారాలు అందడం లేదు. ఒకే డివిజన్ లేదా వార్డులో వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓట్లున్న ఓటర్లకు ఏ బీఎల్‌వోకు తమ ఫారాలు అందాయో తెలియడం లేదు. వాస్తవానికి ఇంటింటికీ తిరిగి ఫారాలు అందజేయాల్సి ఉన్నా, బూత్ పరిధిలోని సెంటర్లో కూర్చుని ఫారాలు అందిస్తున్నారు. కొందరు ఓటర్లు తమ ఫారాలు ఎక్కడున్నాయో తెలుసుకోవడానికే ఐదుగురు బీఎల్‌వోల దగ్గరకి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎక్కడ తమ ఓట్లు గల్లంతవుతాయోనని ఆందోళనకు గురవుతున్నారు. నేను దాదాపు 10 రోజులుగా తిరుగుతున్నాను. మా ఓటు మిస్ అవ్వకూడదనే ఉద్దేశంతో ఈ పది రోజుల నుంచి ఫాం కోసం తిరుగుతూనే ఉన్నాను. వాళ్లేమో సరిగ్గా పట్టించుకోవట్లేదు. కనీసం ఇంటి నంబరైనా వాట్సాప్ పెడతా ఓసారి చెక్ చేసి చెప్పండి అని కూడా చెప్పాను. వాళ్ల నుంచి ఎలాంటి స్పందన లేదు". ఓటర్లకు ఫారాలు అందించడం ఒక ఎత్తైతే, ఓటర్ల నుంచి నింపిన ఫారాలు తీసుకోవడం గగనమవుతోంది. ఎందుకంటే ఎన్యూమరేషన్ ఫారాలు నింపేందుకు ఓటర్లు వెనకంజ వేస్తున్నారు. ముఖ్యంగా 2002లో సర్ సమాచారం చాలా మందికి అందుబాటులో లేదు. దీనికి తోడు తప్పులు నింపితే మరో ఫారం ఇచ్చే అవకాశం లేదు. ఇక చేసేదేం లేక వచ్చిన బీఎల్‌వోతోనే వివరాలు నిక్షిప్తం చేయిద్దామని ఖాళీగా పెడుతున్నారు. ఇచ్చిన ఫాంను నింపుకోవడం, నింపిన ఫాంను ఆన్‌లైన్ చేయడం, తప్పులుంటే సరిచేయడం, 2 చోట్ల ఓట్లున్న వారిని గుర్తించడం, చనిపోయిన వారిని గుర్తించడం, ఇలా బీఎల్‌వోలకు తలకు మించిన భారమవుతోంది. మొదట్లో అధికారులు ఇంటికి వచ్చారు. కానీ మా పేర్లు లేకపోవడంతో ఎన్యూమరేషన్ పత్రాలు ఇవ్వలేదు. మరో బీఎల్‌వో వద్దకు వెళితే అక్కడ నాది దొరికింది. కానీ మా ఆయనది దొరకలేదు. అయినా బూత్ స్థాయి అధికారులు గడువులోపు ప్రక్రియను పూర్తి చేస్తామంటున్నారు. సర్ 2002 జాబితా, తాజా ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచి ఎన్యుమరేషన్ ఫారాలు నింపేందుకు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సహకారం అందిస్తున్నారు. అయినా ఓటర్లలో గందరగోళం మాత్రం కొనసాగుతోంది.


## ఏపీలో నిండుకుంటున్న ముగ్గురాయి

**విదేశాల్లో మైనింగ్‌పైఖ్రావీణజ దృష్టి**

**ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియాలో అరుదైన ఖనిజ నిక్షేపాలు**

**అక్కడ మైనింగ్‌పై ఏపీఎండీసీ అధ్యయనం**

**అడ్వైజర్‌ను నియమించుకొని, నివేదికల తయారీ**



ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ విదేశాల్లో మైనింగ్ కార్యకలా పాలపై దృష్టి సారించింది. ఇప్పటి వరకు ఈ సంస్థకు తిరుపతి జిల్లాలోని మంగం పేటలో ఉన్న ముగ్గురాయి (బారైటీస్) గనుల నుంచే అత్యధిక ఆదాయం వస్తోంది. ఇక్కడి ఎ, బి గ్రేడ్ల ముగ్గురాయి నిల్వలు మరో రెండు, మూడేళ్లలో పూర్తిగా నిండుకోనున్నాయి. దీంతో ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో మైనింగ్‌కు సంస్థ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే మధ్యప్రదేశ్‌లోని సులియారీలో బొగ్గు గనిని దక్కించుకుంది. దేశీయ గనులతో పాటు అపార ఖనిజ నిక్షేపాలు ఉన్న విదేశాల్లోనూ ఖనిజాన్వేషణ చేస్తున్నారు. ఈక్రమంలో మైనింగ్ లీజులు తీసుకుని తవ్వకాలు చేపట్టాలని భావిస్తోంది. ఆఫ్రికన్ దేశాలైన జింబాబ్వే, జాంబియా, నమీబియా, మొజాంబిక్, కాంగో, దక్షిణ అమెరికాలోని బ్రెజిల్, చిలీతో పాటు ఆస్ట్రేలియాలోనూ మైనింగ్ అవకాశాల పై అధ్యయనం చేయనున్నారు. దేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు, ప్రైవేటు కంపెనీలు విదేశాల్లో కీలక ఖనిజాల మైనింగ్‌కు నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సాహం అందిస్తుంది. ఇందుకు గత 7 ఏళ్లలో దాదాపు రూ.34 వేల కోట్లు ఎన్‌సీఎంఎం వెచ్చించింది. విదేశాల్లో ఖనిజాన్వేషణలో ఆర్థికంగా ఇబ్బందులెదురైతే జాతీయ ఖనిజాన్వేషణ ట్రస్ట్ ఆదుకుంటుంది. దీన్ని సదావకాశంగా మలుచుకొని విదేశీ మైనింగ్‌పై ఏపీఎండీసీ దృష్టి పెట్టింది. ఇందుకోసం స్ట్రాటజిక్, ట్రాన్స్‌మిషన్ అడ్వైజర్‌ను నియమించుకోనుంది. ఏయే దేశాల్లో ఎలాంటి మైనింగ్‌కు అవకాశం ఉంది, దీనివల్ల ఏపీఎండీసీకి ఎలాంటి మేలు జరగనుంది. తదితర అంశాలపై అడ్వైజర్‌తో అధ్యయనం చేయించనున్నారు. అనంతరం తదుపరి అడుగులు వేయనుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన నేషనల్ అల్యూమినియం కంపెనీ (నాల్కో), హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్), మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ కన్సల్టెన్సీ లిమిటెడ్‌లను కలిపి జాయింట్ వెంచర్‌గా ఖాంజీ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కాబిల్)ను ఏర్పాటు చేశారు. ఇది ఇతర ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి విదేశాల్లో కీలక ఖనిజాన్వేషణ, మైనింగ్ ప్రాజెక్టులు దక్కించుకోవడంపై దృష్టి సారిస్తోంది. ఇందులో ఏపీఎండీసీని కూడా భాగం చేసుకోవాలని కేంద్రాన్ని కోరాలని భావిస్తున్నారు. ఇప్పటికే క్రిటికల్ మినరల్స్ లభించే దేశాల్లో మైనింగ్ పరిస్థితులపై ఏపీఎండీసీ ప్రాథమికంగా ఓ నివేదికనూ సైతం సిద్ధం చేసింది. నమీబియా దేశంలో లిథియం, యురేనియం, వెనేడియం, వజ్రాలు, రాగి నిల్వలు అధికంగా ఉన్నాయి. ఇక్కడి ప్రభుత్వంతో కేంద్ర గనులశాఖ అవగాహన ఒప్పందం అమల్లో ఉంది. ఇక్కడ మైనింగ్ పెద్ద ప్రమాదకరం కాదని అంచనా చేస్తున్నారు. జాంబియా దేశంలో 9 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో రాగి, కోబాల్ట్, గ్రాఫైట్, నికెల్ నిల్వలు ఉన్నాయి. వీటిని భారత ప్రభుత్వానికి కేటాయించగా, గత ఏడాది అక్టోబరులో ఒప్పందం కుదిరింది. కానీ ఇక్కడ మైనింగ్ చేయాలంటే స్థానిక ప్రభుత్వానికి 30% భాగస్వామ్యం ఇవ్వాల్సి ఉంటుంది. ప్రపంచంలోని లిథియం నిల్వల్లో 20%: జింబాబ్వే దేశంలో లిథియం, ప్లాటినం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నిల్వలు ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచంలోని లిథియం నిల్వల్లో 20 శాతం ఇక్కడే ఉన్నాయి. భారత్–ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశం–2025లో ఇక్కడ మైనింగ్‌పై ఒప్పందం కుదిరింది. మొజాంబిక్ దేశంలో అధికంగా గ్రాఫైట్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, టైటానియం, బొగ్గు నిల్వలున్నాయి. మొజాంబిక్‌తో భారత్ ఎగ్జిమ్ బ్యాంక్ మైనింగ్‌పై ఒప్పందం చేసుకుంది. ఈ దేశ ఉత్తర భాగంలో మినహాయించి, మిగతా చోట్ల మైనింగ్‌కు ఆస్కారముంది. ప్రపంచంలో అత్యధిక కోబాల్ట్ ఖనిజ ఉత్పత్తిదారు కాంగో దేశమే. ఇక్కడ కోబాల్ట్, రాగి, కోల్టాన్ ఖనిజాలు ఉన్నాయి. కోబాల్ట్ మైనింగ్ పై కాబిల్ దృష్టి సారించింది. చిలీ దేశంలో రాగి, లిథియం నిక్షేపాలు ఉన్నాయి. అటకామా ప్రాంతంలో ప్రపంచంలోనే అత్యధిక లిథియం నిల్వలున్నాయి. క్రిటికల్ మినరల్స్‌పై చిలీ ప్రభుత్వంతో భారత్ గతంలో ఒప్పందం కుదుర్చుకుంది. లిథియం తవ్వకాలకు కాబిల్ సమాయత్తమవుతోంది. బ్రెజిల్ దేశంలో నియోబియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, టైటానియం మినరల్స్, మాంగనీస్ నిక్షేపాలున్నాయి. అలాగే బీచ్‌శాండ్‌లో ఇల్మనైట్, రూటైల్ దొరుకుతాయి. భారత్, బ్రెజిల్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. అయితే అమెజాన్ పర్యావరణ నిబంధనలు కఠినంగా ఉంటాయి. ఆస్ట్రేలియా దేశంలో ఇక్కడ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, లిథియం, బీచ్‌శాండ్, కోబాల్ట్, నికెల్ నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. భారత్‌కు చెందిన నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (చీూజ ) ఆస్ట్రేలియాలో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

## గిరిజన హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలు

**పాల్వంచలో జూలై 18, 19న తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభలు**

**గిరిజన సమస్యల పరిష్కారమే మహాసభల ప్రధాన లక్ష్యం**

**ఏర్పాట్లను వేగవంతం చేసి విజయవంతం చేయాలని పిలుపు**

**టీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి నాయక్ వెల్లడి**




**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 11 (వార్త సంధ్య) :** గిరిజన హక్కుల పరిరక్షణ, రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాజీలేని పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలంగాణ గిరిజన సమాఖ్య (టీజీఎస్) రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి నాయక్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ గిరిజన సమాఖ్య మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు అన్ని స్థాయిల్లో ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచలోని శేషగిరి భవన్‌లో ఉన్న సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర మహాసభల ప్రచార కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న భూ హక్కులు, అటవీ హక్కులు, ఉపాధి, విద్య, ఆరోగ్యం, సంక్షేమం వంటి పలు కీలక అంశాలతో పాటు గిరిజన సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లపై రాష్ట్ర మహాసభల్లో విస్తృతంగా చర్చలు జరగనున్నాయని తెలిపారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పోరాట ప్రణాళికను కూడా మహాసభల్లో ప్రకటించే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. గిరిజన సమాజం ఐక్యంగా ముందుకు వచ్చి మహాసభల విజయానికి సహకరించాలని, ప్రతి గ్రామం నుంచి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సమాఖ్య శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ఈ రాష్ట్ర మహాసభలు గిరిజనుల హక్కుల సాధనలో కీలక మైలురాయిగా నిలుస్తాయని, భవిష్యత్ ఉద్యమాలకు దిశానిర్దేశం చేసే వేదికగా మారనున్నాయని అజ్మీర రామ్మూర్తి నాయక్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. వెంకట్, నాయకులు జర్పుల ఉపేందర్, బానోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ముంపు ముప్పు పై మౌనం వీడాలి

**బ్యాక్‌వాటర్ వాస్తవాలను ప్రజల ముందుంచాలి**

**వరదలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**భద్రాచలం కరకట్ట పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి**

**ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు రాజీ పడొద్దని హెచ్చరిక**




**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 11 (వార్త సంధ్య) :** పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలానికి పొంచి ఉన్న ముంపు ముప్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వీడి వాస్తవాలను ప్రజల ముందుంచాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు, రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది గోదావరి వరదల సమయంలో హడావుడి చేయడం, వరదలు తగ్గిన వెంటనే సమస్యను విస్మరించడం అధికార యంత్రాంగానికి అలవాటుగా మారిందని విమర్శించారు. రాబోయే వరదల దృష్ట్యా రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు ముందస్తు కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

పోలవరం బ్యాక్‌వాటర్ కారణంగా భద్రాచలం, పరిసర ప్రాంతాలకు ఎంత మేర ముంపు ప్రమాదం ఉందనే అంశంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందని, దీనిపై రూపొందించిన శాస్త్రీయ నివేదికలు, బ్యాక్‌వాటర్ లెక్కలను బహిర్గతం చేసి ప్రజలకు పూర్తి సమాచారం అందించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే ఈ సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం నెపం నెట్టుకోవడం మానుకుని శాశ్వత పరిష్కారం కోసం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వరదల నుంచి భద్రాచలాన్ని రక్షించే కీలకమైన కరకట్ట నిర్మాణం ఇప్పటికీ అసంపూర్తిగా ఉండటం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న కరకట్ట పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజల్లో భద్రతా భావం కల్పించాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలతో పాటు ఏజెన్సీ గ్రామాల్లోనూ నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విషజ్వరాలు ప్రబలిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తుగానే గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచి ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా కొనసాగించాలని కోరారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఏమాత్రం రాజీ పడకూడదని వారు స్పష్టం చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, భక్తుల సౌకర్యాలు, ఆలయ ప్రతిష్ఠకు అనుగుణంగా పారదర్శకంగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య, కంభం మెట్టు శ్రీను, మారెడ్డి శివాజీ, మీసాల భాస్కరరావు, ఎస్వీఎస్ నాయుడు, భద్రాద్రి వెంకటేశ్వరరావు, మహేష్, సాధనపల్లి సతీష్, వేణు, గుంజ రామారావు, సత్తినేడు సాయిరాం, రుద్ర బ్రదర్స్, చింతల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సాధారణ పరిపాలన (రాజకీయ) శాఖ

**అమరవీరుల స్మారక చిహ్నం (అమరవీరుల స్తూపం), హుస్సేన్ సాగర్, హైదరాబాద్**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూలై 11 :** రాజకీయాలకతీతంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు పూర్తి మద్దతు: అమరవీరుల స్తూపం సాక్షిగా చారిత్రాత్మక టీజేఏసీ స్టీరింగ్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ (జీవో నెం. 679) ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక చిహ్నం (అమరదీపం) లో జరుగుతున్న ముఖాముఖి సంప్రదింపుల ప్రక్రియలో నేడు ఒక చారిత్రాత్మక మైలురాయి నమోదైంది. ఉద్యమ కాలంలో యావత్ తెలంగాణను ఏకతాటిపైకి తెచ్చిన టీజేఏసీ స్టీరింగ్ కమిటీకి చెందిన అగ్ర నాయకులు, వివిధ అనుబంధ జేఏసీల ప్రతినిధులు రాజకీయ పార్టీల ప్రతినిధులు నేడు (జూలై 11న) కమిటీ ముందు భారీ ఎత్తున హాజరయ్యారు. నేటి సమావేశంలో పాల్గొన్న టీజేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులందరూ తమ అమూల్యమైన సలహాలు, సూచనలను కమిటీకి రాతపూర్వకంగా అందించారు. ప్రస్తుత రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా నిజమైన తెలంగాణ ఉద్యమకారులను ఖచ్చితంగా గుర్తించే ప్రక్రియ కోసం తామంతా ఈ కమిటీకి పూర్తి స్థాయిలో సంఘీభావం, సంపూర్ణ మద్దతు అందజేస్తామని అమరవీరుల సాక్షిగా ప్యానల్ సమక్షంలో ఏకగ్రీవంగా ప్రకటించారు.

### నేటి సమావేశానికి హాజరైన ముఖ్యమైన నాయకులు – సంఘాల ప్రతినిధులు:

ఉద్యమ కాలం నాటి ఉమ్మడి స్టీరింగ్ కమిటీ డైరెక్టరీ ఆధారంగా నేడు వివిధ రంగాల నుండి ప్రతినిధులు హాజరై తమ ఐక్యతను చాటారు: ఉద్యమ నాయకత్వం ఱ మేధావులు: ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్ తదితరులు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు: టి.జి.ఓ తరఫున వి. శ్రీనివాస్ గౌడ్, ఏలూరి శ్రీనివాసరావు; టి.ఎన్.జి.ఓ తరఫున కె. స్వామిగౌడ్, జి. దేవిప్రసాద్, కారం రవీందర్ రెడ్డి, తదితరులు. కోర్ సెక్టార్ ఱ రవాణా సంఘాలు: ఆర్టీసీ జేఏసీ తరఫున, దొంతు ఆనందం, రాజి రెడ్డి; ఎలక్ట్రిసిటీ జేఏసీ నుండి కె. రఘు.

### వృత్తిపరమైన ఱ సామాజిక జేఏసీలు:

అడ్వకేట్ జేఏసీ నుండి ఎమ్. రాజేంద్ర రెడ్డి, ఎన్. ప్రహ్లాద్; డాక్టర్స్ జేఏసీ నుండి డా. సురేష్ చంద్ర, ఇంజనీర్స్ జేఏసీ నుండి శ్రీధర్ దేశ్పాండే, టి. వెంకటేశం, ఎమ్. బాలనర్సయ్య.

### సామాజిక, ఉపాధ్యాయ ఱ సాంస్కృతిక సంఘాలు:

తెలంగాణ మాల మహానాడు తరఫున టి.ఎమ్.ఆర్.పి.ఎస్ నుండి బొట్ల భిక్షపతి; తెలంగాణ వికాస సమితి నుండి పిట్టల రవీందర్; ఉపాధ్యాయ సంఘాల నుండి ఎమ్. మణిపాల్ రెడ్డి , ఎంపీజే తరఫున హమీద్ మహ్మద్ ఖాన్ మరియు ప్రైవేట్ స్కూల్స్ జేఏసీ ప్రతినిధులు.

### రాజకీయ పార్టీల ప్రతినిధులు:

నాటి ఉద్యమంలో కలిసి పనిచేసిన ప్రధాన రాజకీయ పక్షాల నాటి స్టీరింగ్ కమిటీ మెంబర్లు ఈ సమావేశంలో భాగస్వామ్యమయ్యారు.

### సమర్పించిన ప్రధాన సూచనలు – సంక్షేమ డిమాండ్లు:

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు క్షేత్రస్థాయి ఉద్యమకారులకు తక్షణ న్యాయం చేకూర్చాలని కోరుతూ గత తీర్మానాలకు అనుగుణంగా తమ పటిష్టమైన డిమాండ్లను కమిటీ ముందు ఉంచారు:

### ఆత్మగౌరవ గుర్తింపు:

పార్టీల హద్దులు దాటి ప్రతి నిజమైన పోరాట యోధునికి అధికారిక ప్రభుత్వ ప్రశంసా పత్రం మంజూరు చేయాలి.

### 250 గజాల నివాస స్థలం:

ఇండ్లు లేని నిరుపేద ఉద్యమకారుల కుటుంబాలకు 250 గజాల నివాస స్థలాన్ని కేటాయించాలి.

### ఆరోగ్య ఱ పెన్షన్ సౌకర్యాలు:

వృద్ధాప్య ఆసరా పెన్షన్లతో పాటు, ఉచిత కార్పొరేట్ వైద్య సదుపాయం కోసం ప్రత్యేక హెల్త్ కార్డులు జారీ చేయాలి. ఉచిత రవాణా సౌకర్యం.

### కమిటీ చైర్మన్ సభ్యుల కృతజ్ఞతలు:

టీజేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యుల నుండి వ్యక్తమైన ఈ అపూర్వమైన ఏకగ్రీవ మద్దతును కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ మోతె శోభన్ రెడ్డి ఇతర ప్యానల్ సభ్యులు స్వాగతించారు. రాజకీయ పార్టీలకతీతంగా లభించిన ఈ సంపూర్ణ సహకారం వల్ల, క్షేత్రస్థాయిలో ఉన్న చివరి ఉద్యమకారుడిని కూడా ఎలాంటి తప్పులు లేకుండా గుర్తించడం సులువవుతుందని కమిటీ హర్షం వ్యక్తం చేసింది. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా జరుగుతున్న డిజిటల్ స్క్రీనింగ్ ఆధారంగా అత్యంత పారదర్శకమైన తుది నివేదికను తయారు చేసి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి అందిస్తామని కమిటీ చైర్మన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రంగారెడ్డి జిల్లాలో ఆరుగురి హత్య కేసు

**నిందితుడి కోసం 7 బృందాలతో గాలింపు**

**రంగారెడ్డి జిల్లాలో ఆరుగురిని దారుణంగా చంపిన కిరాతకుడు**

**పోక్సో కేసు పెట్టారన్న కక్షతో ఆరుగురిని హత్య చేసిన వ్యక్తి**

మే 16న బాలికను వేధించాడని కేసు పెట్టిన బాధితురాలు, తల్లి

రంగారెడ్డి జిల్లా షాబాద్ ఠాణా పరిధిలో ఆరుగురు దారుణ హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. షాబాద్ మండల కేంద్రంలోని దైవాలగూడ అనే గ్రామంలో శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతోనే రాజ్‌కుమార్ (28) అనే వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్ కుమార్ కట్టుకున్న భార్య, ఇద్దరు మగ బిడ్డలతో పాటు, తనపై పోక్సో కేసు పెట్టిన మైనర్ బాలిక, ఆమె తల్లి, నాయనమ్మలను కత్తితో విచక్షణా రహితంగా నరికి చంపాడు. మొదట దైవాలగూడలోని తన సొంత ఇంట్లో భార్య సరితతో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కత్తితో గొంతు కోసి దారుణంగా చంపాడు. అనంతరం షాబాద్ పీఆర్ స్టేడియం సమీపంలో ఉన్న మైనర్ బాలిక (17) ఇంట్లోకి వెళ్లి ఆమెను బలవంతంగా బయటకు తీసుకెళ్లే క్రమంలో బాలిక తల్లి, నాయనమ్మలు అడ్డు పడ్డారు. దీంతో వారిద్దరినీ కత్తితో విచక్షణా రహితంగా పొడిచి చంపాడు. అనంతరం బాలికను దైవాలగూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు దగ్గరకు తీసుకెళ్లి పీక కోసి హతమార్చాడు. ఆ తర్వాత తన తండ్రి అరుణ్ కుమార్‌కు ఫోన్ చేసి "నేనే ఆరుగురిని చంపాను. నేను కూడా చనిపోతున్నాను. అని చెప్పాడు. దీంతో అరుణ్ కుమార్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సీపీ తరుణ్ జోషి తమ బృందంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు ఏడు బృందాలను ఏర్పాటు చేశారు. రెండు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం ఆరు హత్యలు జరిగినట్లు గుర్తించామని ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి పేర్కొన్నారు. రాత్రి 11 గంటల సమయంలో బాధితురాలి ఇంట్లోకి నిందితుడు ప్రవేశించినట్లు తెలిసిందన్నారు. బాధితురాలి తల్లి, నానమ్మను కత్తితో పొడిచి హత్య చేసిన అనంతరం బాలికను సాగర్‌కుంట చెరువు వద్దకు తీసుకెళ్లి హత్య చేసినట్లు వెల్లడించారు. నిందితుడు ఇంటికి వెళ్లి తన భార్య, ఇద్దరు చిన్నారులను కూడా హత్య చేశాడన్న సీపీ, హత్యల అనంతరం తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి "ఆరుగురిని చంపాను – నేను కూడా చనిపోతున్నా' అని సమాచారం ఇచ్చాడన్నారు. "హత్య అనంతరం నిందితుడు రాజ్ కుమార్ పరారయ్యాడు. నిందితుడి కోసం 7 బృందాలు గాలిస్తున్నాయి. రాజ్ కుమార్ తన భార్య, పిల్లల్ని చంపడం దిగ్భ్రాంతికి గురి చేసింది. అర్ధరాత్రి షాబాద్ వెళ్లి బాలిక తల్లి, నాన్నమ్మను కత్తితో పొడిచి చంపాడు. బాలికను షాబాద్ నుంచి బలవంతంగా స్వగ్రామానికి తీసుకెళ్లాడు. దైవాలగూడ సమీపంలోని చెరువు వద్ద బాలికను కూడా చంపేశాడు. పోక్సో కేసు నమోదు అయినప్పుడు నిందితుడు పరారయ్యాడు. తర్వాత అరెస్ట్ చేయగా, యాంటిసిపేటరీ బెయిల్ తెచ్చుకుని విడుదల అయ్యాడు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. నిందితుడు రాజ్‌కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతడి కోసం 7 ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. భార్య, పిల్లలను కూడా హత్య చేయడం పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురి చేసిందని సీపీ తరుణ్ జోషి తెలిపారు. బాలికను వేధించాడని ఆమె తల్లి మే 16వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదైంది. రాజ్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బెయిల్‌పై తిరిగొచ్చిన నిందితుడు శనివారం తెల్లవారుజామున ఈ దారుణానికి ఒడిగట్టాడు. నిందితుడు రాజ్‌కుమార్ ఏడేళ్ల క్రితం భార్య సరితను ప్రేమించి పెళ్లి చేసుకోవడం గమనార్హం. ఆరుగురు అమాయకుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్న నిందితుడు రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని మృతుల బంధువులు డిమాండ్ చేశారు. ఈ మేరకు షాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట రహదారిపై



బైఠాయించారు. నిందితుడిని తమకు అప్పగించాలన్నారు. రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్టు చేయకపోతే మరొకరి ప్రాణాలు తీసే అవకాశం ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. "ఓ అమ్మాయిని ఇబ్బంది పెట్టాడని పోక్సో కేసు పెడితే అప్పటి నుంచి ఆందోళన చెందాడు. ఆ కేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఇంతమంది ప్రాణాలు తీసిన వ్యక్తికి చట్టం ప్రకారం కఠిన శిక్ష పడాలి. ఇష్టం లేకపోతే మా పిల్లను మా ఇంటికి పంపించేయాల్సింది. మా బిడ్డ మా వద్దనైనా ప్రాణాలతో ఉండేది. ఇద్దరు పిల్లలను, భార్యను చంపడానికి మనసెలా వచ్చిందో. మాకు న్యాయం చేయాలని పోలీసులను కోరుతున్నాం.

# గానకోకిల జానకి మృతి పట్ల సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్

**అజరామరమైన పాటలతో ఎన్నో తరాలను అలరించిన గొప్ప గాయని**

**జానకి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన ప్రముఖులు**

**తెలుగు వారి మదిలో ఆమె గానం ఎప్పటికీ నిలిచిపోతుందన్న నేతలు**



దక్షిణాది గానకోకిల, ప్రముఖ నేపథ్య గాయని ఎస్.జానకి మరణవార్త తెలుగు చలనచిత్ర పరిశ్రమను, సంగీత ప్రియులను దిగ్భ్రాంతికి గురిచేసింది. దశాబ్దాల పాటు తన మధురమైన గాత్రంతో కోట్లాది మంది అభిమానులను అలరించిన జానకమ్మ ఇక లేరన్న వార్త అభిమానులను శోకసంద్రంలో ముంచెత్తింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు.ప్రముఖ గాయని జానకి మరణం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. “దక్షిణాది గానకోకిల జానకి మరణవార్త దిగ్భ్రాంతికి గురిచేసింది. తన అసమాన ప్రతిభతో, అమరగానంతో ఆమె ఎన్నో తరాలను మురిపించారు. సంగీత ప్రపంచానికి జానకి అందించిన సేవలు శాశ్వతంగా నిలిచి ఉంటాయి. జానకి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నా. ఆమె కుటుంబ సభ్యులకు, కోట్లాది మంది అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను” అని సీఎం తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.గాయని జానకి మృతి పట్ల ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. “ప్రఖ్యాత గాయని జానకి మరణం అత్యంత విచారకరం. తెలుగు గాయనీమణుల్లో ఆమె ఒక ఆణిముత్యం. జానకమ్మ పాడిన అజరామరమైన గీతాలు తెలుగువారి మదిలో ఎప్పటికీ మెదులుతూనే ఉంటాయి. ఆమె లేని లోటు సంగీత ప్రపంచానికి తీరనిది. జానకి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను” అని పవన్ కల్యాణ్ తన సంతాప సందేశంలో వెల్లడించారు.గానకోకిల మృతి పట్ల మంత్రి నారా లోకేశ్ విచారం వ్యక్తం చేశారు. “ప్రముఖ గాయని ఎస్.జానకి మృతిపట్ల సంతాపం తెలియజేస్తున్నా. దక్షిణ భారత గానకోకిలగా ప్రసిద్ధి పొందిన ఆమె, 48వేలకు పైగా పాటలు పాడి సంగీతప్రియుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. తన మధురమైన గాత్రంతో దశాబ్దాల పాటు కోట్లాదిమంది ప్రేక్షకులను అలరించారు. భారతీయ సినీ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ఎస్.జానకి తెలుగునేలపై జన్మించడం మనందరికీ గర్వకారణం. ఆమె మరణం సినీ రంగానికి తీరనిలోటు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా.” అని ఎక్స్‌లో పేర్కొన్నారు.తెలుగు చలనచిత్ర పరిశ్రమలో వేల పాటలు పాడి, మధుర గాయనిగా జానకమ్మ చెరగని ముద్ర వేశారు. ఆమె మరణంతో ఒక శకం ముగిసిందని సినీ ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అట్ట చూసి మోసపోకండీ లోపలంతా పొట్టే

**కరీంనగర్ జిల్లాలోని సోయాచంక్స్ ఫ్యాక్టరీపై అధికారుల తనిఖీ**

**ప్యాకెట్‌పై ఫాసీతో సహా అన్ని వివరాలూ నమోదు**

**వాటి తయారీలో పశువుల దాణాకు వినియోగించే గోధుమ పొట్టు వినియోగం**



ఓ కంపెనీ సోయాచంక్స్ ప్యాకెట్ చూడగానే దానిపైన ఉన్న ఫాసీ (ఎఫ్ఎస్ఎస్ఏఐ), తయారీ తేదీ, గడువు, బ్యాచ్ నంబరు, తయారీ పదార్థాలు, వాటిలోని పోషకాల వివరాలు వంటివి ముద్రించి ఉండటం చూస్తూ ఉంటాం. వాటిని చూసిన కొనుగోలుదారుడికి ఏ మాత్రం అనుమానం రాదు. కానీ ఈ నెల 1న టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఆహార భద్రతాధికారులు సంయుక్తంగా కరీంనగర్ జిల్లాలోని ఓ మండలంలోని ఓ ఫ్యాక్టరీని తనిఖీ చేశారు. ఈ రైడ్‌లో వారికి విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఓ బ్రాండ్ పేరుతో విక్రయిస్తున్న సోయాచంక్స్‌ను అధికారులు పరిశీలించగా దీనిలో పశువుల దాణాకు ఉపయోగించే గోధుమ పొట్టు (రఫ్‌బ్రాన్)ను వినియోగించి తయారు చేసినట్లు గుర్తించారు. సోయాబీన్ పిండికి బదులు పశువులకు దాణాగా వినియోగించే గోధుమ పొట్టును తయారీలో వినియోగించినట్లు నిర్ధారించారు.కల్తీకి కాదేదీ అనర్హం అన్నట్లు తయారైంది కరీంనగర్ జిల్లాలో పరిస్థితి. మసాలాలు, అల్లం వెల్లుల్లి పేస్టు, ఆహార పదార్థాల్లో వినియోగించే రంగుల వాడకం ఇలా నిత్యం ఏదో ఒక చోట ఆహార కల్తీ పెరిగిపోతోంది. వాటిని పట్టించుకునేవారు కరవయ్యారు. తాజాగా సోయా చంక్స్ తయారీ విషయంలో గోధుమ పొట్టు ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు.పుట్టగొడుగుల్లా తయారీ కేంద్రాలు : ప్రజలు రోజువారీ వంటకు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో, బేకరీల్లో వినియోగించే దినుసులు, ఆహార పదార్థాలు, ఫాస్ట్‌ఫుడ్‌లలో వాడే టమాట సాస్‌లు, కెచప్, గ్రీన్ చిల్లీ సాస్, సోయాసాస్, అజీనోమోటో, అల్లం, వెల్లులి పేస్ట్, పన్నీర్, బటర్, పుదీనా చట్నీ, రెడ్ చిల్లీసాస్, మయోనీస్, రాక్‌సాల్ట్, చీజ్, తేనె, జామ్, వెనీగర్ వంటివి జిల్లాలో విచ్చలవిడిగా తయారు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వీటిని విక్రయిస్తున్నారు. మరి కొందరు పదార్థాల లేబుల్‌పై ఫాసీ రిజిస్ట్రేషన్ నంబరుతో పాటు తయారీదారులు పాటిస్తున్న నిబంధనలు వివరిస్తున్నప్పటికీ వాటిలో వినియోగించే పదార్థాలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ నేపథ్యంలోనే కొందరు తయారీదారులు ఆహార పదార్థాల తయారీ విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి కల్తీ ఆహారాన్ని అరికట్టే యంత్రాంగం ప్రభుత్వం వద్ద లేదన్న విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. జిల్లాలో ఆహార భద్రతాధికారులు, ఉన్నతాధికారులు, పోలీసుల యంత్రాంగం ఉన్నప్పటికీ రోజువారీ కార్యకలాపాల్లో తలమునకలవుతూ వందల సంఖ్యలో ఉన్న తయారీ సంస్థలను పర్యవేక్షించలేని దుస్థితి నెలకొంది. నిత్యం తయారు చేస్తున్న పదార్థాలను పరీక్షించి నాణ్యమైనదా కాదా అని తేల్చే వ్యవస్థ లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి.ఆహార పదార్థాల విషయంలో జిల్లా స్థాయిలోనే వాటిని పరీక్షించేలా ల్యాబ్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అధికారులు ఎప్పటికప్పుడు ఆహార తయారీ యూనిట్లు, కేంద్రాలు, పరిశ్రమలపై తనిఖీలు నిర్వహిస్తే కొంత వరకైనా కల్తీ, నాసిరకమైన ఆహార పదార్థాలను నిరోధించే అవకాశం ఉంటుంది.“అక్టోబరు 2025 నుంచి నేటి వరకు 340 తనిఖీలు నిర్వహించాం. కాగా వాటిలో సుమాదుర 200 నమూనాలు పరీక్షించాం. కాగా వాటిలో 18 నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేవనే విషయం బయటపడింది. దీంతో ఆయా సంస్థలపై కేసులు నమోదు చేశాం. వాటిపై రూ.4,50,00 జరిమానా విధించాం. గత సంవత్సరం రూ.3.50 లక్షల జరిమానా వసూలు చేశాం. వినియోగదారులకు అనుమానం కలిగితే నేరుగా గానీ లేదా ఫోన్ ద్వారా ఆహార భద్రతా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. నిజమని తేలితే సంబంధిత సంస్థలు, వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం. ఇటీవల సోయాచంక్స్ విషయంపై కంపెనీని సీజ్ చేసి నమూనాలను ల్యాబ్‌కు పంపించాం. సంబంధిత సంస్థపై కేసు నమోదు చేశాం”.

# అంతర్జాతీయ మంచినీటి చేపల ఎగుమతుల కేంద్రం

**రూ.50 కోట్ల వ్యయంతో నిర్మాణం**

**మత్స్య రంగం బలోపేతంపై సర్కారు ప్రత్యేక దృష్టి**

**ఇప్పటికే దేశంలో మంచి నీటి చేపల ఉత్పత్తిలో అగ్రస్థానంలో తెలంగాణ**

**తొలిసారిగా కోహెడలో ఇంటర్నేషనల్ మంచి నీటి చేపల ఎగుమతుల కేంద్రం**



రాష్ట్రంలో మత్స్య రంగం బలోపేతంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే దేశంలో మంచి నీటి చేపల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తెలంగాణలో చేపల ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో తొలిసారిగా కోహెడలో ఇంటర్నేషనల్ మంచి నీటి చేపల ఎగుమతుల కేంద్రం కొలువు తీరనుంది. 13 ఎకరాల విస్తీర్ణంలో రూ.50 కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో కూడిన ఈ మార్కెట్ నిర్మాణం పనులకు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంఖుస్థాపన చేశారు. 2027 ఆగస్టు వరకు ఎగుమతి ఆధారిత అత్యాధునిక ఫిష్ మార్కెట్ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న దృష్ట్యా ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు వేల మంది ఉపాధి కలుగనుంది.తెలంగాణ మత్స్య రంగానికి సరికొత్త గుర్తింపు లభించనుంది. హైదరాబాద్ శివారు కోహెడలో దేశంలోనే మొట్టమొదటిసారిగా మంచి నీటి చేపల అంతర్జాతీయ ఎగుమతుల కేంద్రం ఏర్పాటు కానుంది. మోదీ సర్కారు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద ఈ మెగా ప్రాజెక్టు మంజూరైన నేపథ్యంలో జాతీయ మత్స్యకార దినోత్సవం పురస్కరించుకుని కోహెడలో పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా పునాదిరాయి పడింది. బాహ్య వలయ రహదారి పక్క 13 ఎకరాల విస్తీర్ణంలో రూ.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ఎగుమతి ఆధారిత అంతర్జాతీయ చేపల మార్కెట్ నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు.ప్రతిష్టాత్మక ఈ ప్రాజెక్టు నిర్మాణం సంబంధించి కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించనున్నాయి. దేశంలో ఇప్పటి వరకు కేవలం సముద్రతీర ప్రాంతాల నుంచే సముద్ర చేపల ఎగుమతుల కేంద్రాలు నడుస్తున్నాయి. అయితే మంచి నీటి చేపల ఎగుమతుల కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేస్తుండటం దేశంలోనే ఇదే తొలిసారి. నగర శివారు కోహెడలో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో కూడిన అత్యాధునిక ఎగుమతి ఆధారిత చేపల మార్కెట్ ఏర్పాటు కానుండటం పట్ల ఈ ప్రాంతాల్లో మంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతోన్నాయి.మంచినీటి వనరుల ద్వారా చేపల ఉత్పత్తిని సాధించడంలో తెలంగాణ ఇప్పటికే దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతోంది. గత సంవత్సరం రూ.8 వేల కోట్లు విలువైన 4.20 లక్షల టన్నులు పైగా మంచి నీటి చేపలు, రూ.1000 కోట్ల రూపాయల విలువైన 15 వేల టన్నుల మంచి నీటి రొయ్యల ఉత్పత్తి రికార్డు స్థాయిలో జరిగింది. అయితే రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఈ మంచి నీటి చేపల్లో 42 శాతం మాత్రమే స్థానికంగా వినియోగం అవుతుండగా కేవలం 6 శాతం మాత్రమే ఇతర రాష్ట్రాలు, గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. మిగిలిన నిల్వలు సరైన మార్కెటింగ్, రవాణా సౌకర్యాలు లేక నిరుపయోగంగా మారుతున్నాయి.ఈ ఆర్థిక పరమైన గణాంకాలు, అవకాశాలను నిశితంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ఈ అంతర్జాతీయ ఎగుమతుల కేంద్రం మంజూరు చేసినట్లు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక మంత్రిత్వ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ వెల్లడించిన విషయం విదితమే. గత నెలలో కోహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణానికి సీఎం పునాది వేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.“సమాజంలో ముదిరాజుల సంఖ్య చాలా పెద్దది. వారికి, చేపపిల్లలు, గొర్రెపిల్లల్ని ఇచ్చినంత మాత్రాన బాగుపడురు. వారి వృత్తికి అనుగుణంగా కావాల్సిన సదుపాయాలు పొందే విధంగా చేస్తేనే వారి జీవితాల్లో వెలుగు కనిపిస్తుంది. ఇది ఇంటిగ్రేటెడ్ మార్కెట్. మనదేశంలో ఎక్కడా లేని విధంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నాం. మత్స్యకార వృత్తి చేపట్టిన వారందరి అభివృద్ధే దీని ధ్యేయం”.ఈ అంతర్జాతీయ చేపల ఎగుమతి కేంద్రం నిర్మాణానికి సంబంధించి చెన్నైకు చెందిన ఒక ప్రముఖ కన్సల్టెన్సీ కంపెనీ ఆధ్వర్యంలో సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించింది. అంతర్జాతీయ నాణ్యతా, సాంకేతిక ప్రమాణాలతో కూడిన అధునాతన పరిపాలన భవనం, మత్స్యకారుల శిక్షణ కేంద్రం, అతిథి గృహం, హోటల్, అత్యాధునిక శీతల గిడ్డంగులు, చేపల శుద్ధి యూనిట్లు, రవాణా ప్రాంగణాలు, సిబ్బంది నివాస గృహాలు కూడా నిర్మించనున్నారు.ప్రత్యేకించి వివిధ సాంకేతిక సంస్థలు, అధునాతన చేపల పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ఎగుమతులకు తక్షణ అనుమతులు ఇచ్చే అపెడా, కస్టమ్స్ క్లియరెన్స్ కేంద్రాలు కూడా ఇక్కడే ఒకే ఛత్రం కింద ఏర్పాటు కానున్నాయి. దాదాపు రెండు వేల మంది పైగా జాతీయ, అంతర్జాతీయ వ్యాపారులు ఒకే చోట క్రయ, విక్రయాలతో ఏటా 500 కోట్ల రూపాయలు పైగా లావాదేవీలు జరిపేలా ఈభారీ టోకు మార్కెట్ ఈ ప్రాంగణంలో అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలో మత్స్యకార కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటన్న చర్యలకు మనం మద్ధతివ్వాలని పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు.“ఈ ప్రాంతం నుంచి సుమారు 9 దేశాలకు, ప్రపంచ మార్కెట్‌ను తలదన్నే విధంగా మంచి నీటి చేపల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్నాం. వీటి ఉత్పత్తిలో రాష్ట్రాన్ని బ్రాండ్‌గా చేయడానికి సర్కార్ యోచిస్తోంది. దీని ద్వారా ఆర్థిక వనరులు పెరుగుతాయి. రూ. 50 కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చేసి మత్స్య రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేలా కృషి చేస్తాం” - వాకిటి శ్రీహరి, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి.2027 ఆగస్టు నాటికి ఈ అంతర్జాతీయ చేపల కేంద్రం నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేయాలన్నది లక్ష్యం. లోడింగ్, అన్‌లోడింగ్, ప్రాసెసింగ్, ప్యాకేంగ్, ఇతర అనుబంధ విభాగాలు అందుబాటులో రానున్న ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు వైద్యారోగ్య, మౌలిక సదుపాయాల సంస్థ చేపట్టనుంది.


# నా ఫారం ఇంకా అందలేదు ‘సర్’

**గందరగోళంగా ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ ప్రక్రియ**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గందరగోళంగా సర్ ప్రక్రియ**

**90 శాతం పైగా ఎన్యూమరేషన్ ఫారాలు అందించామంటున్న బీఎల్‌వోలు**

**చాలా మందికి ఫారాలు అందక ఇబ్బందులు పడుతున్న ఓటర్లు**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సర్ ప్రక్రియ గందరగోళంగా సాగుతోంది. 90 శాతానికి పైగా ఎన్యూమరేషన్ ఫారాలు అందించామని బీఎల్‌వోలు చెబుతున్నా, చాలా మంది ఓటర్లు ఫారాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఫారాలు తీసుకున్న ఓటర్లు సైతం వివరాలు నింపి ఇచ్చేందుకు వెనకాడుతున్నారు. 2002 సమాచారం అందుబాటులో లేకపోవడం, ఇచ్చే వివరాల్లో తప్పులుంటే ఓటు గల్లంతవుతుందన్న భయం వెరసి నింపిన ఫారాలు బీఎల్‌వోలకు చేరడం లేదు. దీంతో డిజిటలైజేషన్ ప్రక్రియ ఆలస్యమవుతోంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 30 లక్షల మంది ఓటర్లున్నారు. వారందరికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందించే ప్రక్రియ దాదాపు పూర్తైందని గణాంకాలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. చాలా మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అంతకు ముందు ఓ ఇంట్లో అద్దెకు ఉండి, ప్రస్తుతం వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఓటర్లకు ఫారాలు అందడం లేదు. ఒకే డివిజన్ లేదా వార్డులో వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓట్లున్న ఓటర్లకు ఏ బీఎల్‌వోకు తమ ఫారాలు అందాయో తెలియడం లేదు.వాస్తవానికి ఇంటింటికీ తిరిగి ఫారాలు అందజేయాల్సి ఉన్నా, బూత్ పరిధిలోని సెంటర్లో కూర్చుని ఫారాలు అందిస్తున్నారు. కొందరు ఓటర్లు తమ ఫారాలు ఎక్కడున్నాయో తెలుసుకోవడానికే ఐదుగురు బీఎల్‌వోల దగ్గరకి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎక్కడ తమ ఓట్లు గల్లంతవుతాయోనని ఆందోళనకు గురవుతున్నారు.నేను దాదాపు 10 రోజులుగా తిరుగుతున్నాను. మా ఓటు మిస్ అవ్వకూడదనే ఉద్దేశంతో ఈ పది రోజుల నుంచి ఫాం కోసం తిరుగుతూనే ఉన్నాను. వాళ్లేమో సరిగ్గా పట్టించుకోవట్లేదు. కనీసం ఇంటి నంబరైనా వాట్సాప్ పెడతా ఓసారి చెక్ చేసి చెప్పండి అని కూడా చెప్పాను. వాళ్ల నుంచి ఎలాంటి స్పందన లేదు”.ఓటర్లకు ఫారాలు అందించడం ఒక ఎత్తైతే, ఓటర్ల నుంచి నింపిన ఫారాలు తీసుకోవడం గగనమవుతోంది. ఎందుకంటే ఎన్యూమరేషన్ ఫారాలు నింపేందుకు ఓటర్లు వెనకంజ వేస్తున్నారు. ముఖ్యంగా 2002లో సర్ సమాచారం చాలా మందికి అందుబాటులో లేదు. దీనికి తోడు తప్పులు నింపితే మరో ఫారం ఇచ్చే అవకాశం లేదు. ఇక చేసేదేం లేక వచ్చిన బీఎల్‌వోతోనే వివరాలు నిక్షిప్తం చేయిద్దామని ఖాళీగా పెడుతున్నారు. ఇచ్చిన ఫాంను నింపుకోవడం, నింపిన ఫాంను ఆన్‌లైన్ చేయడం, తప్పులుంటే సరిచేయడం, 2 చోట్ల ఓట్లున్న వారిని గుర్తించడం, చనిపోయిన వారిని గుర్తించడం, ఇలా బీఎల్‌వోలకు తలకు మించిన భారమవుతోంది.మొదట్లో అధికారులు ఇంటికి వచ్చారు. కానీ మా పేర్లు లేకపోవడంతో ఎన్యూమరేషన్ పత్రాలు ఇవ్వలేదు. మరో బీఎల్‌వో వద్దకు వెళితే అక్కడ నాది దొరికింది. కానీ మా ఆయనది దొరకలేదు.అయినా బూత్ స్థాయి అధికారులు గడువులోపు ప్రక్రియను పూర్తి చేస్తామంటున్నారు. సర్ 2002 జాబితా, తాజా ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచి ఎన్యమరేషన్ ఫారాలు నింపేందుకు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సహకారం అందిస్తున్నారు. అయినా ఓటర్లలో గందరగోళం మాత్రం కొనసాగుతోంది.


# ఏపీలో నిండుకుంటున్న ముగ్గురాయి

**విదేశాల్లో మైనింగ్‌పైఖ్రావీణజ దృష్టి**

**ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియాలో అరుదైన ఖనిజ నిక్షేపాలు**

**అక్కడ మైనింగ్‌పై ఏపీఎండీసీ అధ్యయనం**

**అడ్వైజర్‌ను నియమించుకొని, నివేదికల తయారీ**



ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ విదేశాల్లో మైనింగ్ కార్యకలాపాలపై దృష్టి సారించింది. ఇప్పటి వరకు ఈ సంస్థకు తిరుపతి జిల్లాలోని మంగంపేటలో ఉన్న ముగ్గురాయి (బారైటీస్) గనుల నుంచే అత్యధిక ఆదాయం వస్తోంది. ఇక్కడి ఎ, బి గ్రేడ్ల ముగ్గురాయి నిల్వలు మరో రెండు, మూడేళ్లలో పూర్తిగా నిండుకోనున్నాయి.దీంతో ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో మైనింగ్‌కు సంస్థ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే మధ్యప్రదేశ్‌లోని సులియారీలో బొగ్గు గనిని దక్కించుకుంది. దేశీయ గనులతో పాటు అపార ఖనిజ నిక్షేపాలు ఉన్న విదేశాల్లోనూ ఖనిజాన్వేషణ చేస్తున్నారు. ఈక్రమంలో మైనింగ్ లీజులు తీసుకుని తవ్వకాలు చేపట్టాలని భావిస్తోంది.ఆఫ్రికన్ దేశాలైన జింబాబ్వే, జాంబియా, నమీబియా, మొజాంబిక్, కాంగో, దక్షిణ అమెరికాలోని బ్రెజిల్, చిలీతో పాటు ఆస్ట్రేలియాలోనూ మైనింగ్ అవకాశాల పై అధ్యయనం చేయనున్నారు.దేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు, ప్రైవేటు కంపెనీలు విదేశాల్లో కీలక ఖనిజాల మైనింగ్‌కు నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సాహం అందిస్తుంది. ఇందుకు గత 7 ఏళ్లలో దాదాపు రూ.34 వేల కోట్లు ఎన్‌సీఎంఎం వెచ్చించింది. విదేశాల్లో ఖనిజాన్వేషణలో ఆర్థికంగా ఇబ్బందులెదురైతే జాతీయ ఖనిజాన్వేషణ ట్రస్ట్ ఆదుకుంటుంది. దీన్ని సదావకాశంగా మలుచుకొని విదేశీ మైనింగ్‌పై ఏపీఎండీసీ దృష్టి పెట్టింది. ఇందుకోసం స్ట్రాటజిక్, ట్రాన్స్‌మిషన్ అడ్వైజర్‌ను నియమించుకోనుంది.ఏయే దేశాల్లో ఎలాంటి మైనింగ్‌కు అవకాశం ఉంది, దీనివల్ల ఏపీఎండీసీకి ఎలాంటి మేలు జరగనుంది. తదితర అంశాలపై అడ్వైజర్‌తో అధ్యయనం చేయించనున్నారు. అనంతరం తదుపరి అడుగులు వేయనుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన నేషనల్ అల్యూమినియం కంపెనీ (నాల్కో), హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్), మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ కన్సల్టెన్సీ లిమిటెడ్‌లను కలిపి జాయింట్ వెంచర్‌గా ఖాంజీ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కాబిల్)ను ఏర్పాటు చేశారు.ఇది ఇతర ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి విదేశాల్లో కీలక ఖనిజాన్వేషణ, మైనింగ్ ప్రాజెక్టులు దక్కించుకోవడంపై దృష్టి సారిస్తోంది. ఇందులో ఏపీఎండీసీని కూడా భాగం చేసుకోవాలని కేంద్రాన్ని కోరాలని భావిస్తున్నారు. ఇప్పటికే క్రిటికల్ మినరల్స్ లభించే దేశాల్లో మైనింగ్ పరిస్థితులపై ఏపీఎండీసీ ప్రాథమికంగా ఓ నివేదికనూ సైతం సిద్ధం చేసింది.నమీబియా దేశంలో లిథియం, యురేనియం, వెనేడియం, వజ్రాలు, రాగి నిల్వలు అధికంగా ఉన్నాయి. ఇక్కడి ప్రభుత్వంతో కేంద్ర గనులశాఖ అవగాహన ఒప్పందం అమల్లో ఉంది. ఇక్కడ మైనింగ్ పెద్ద ప్రమాదకరం కాదని అంచనా చేస్తున్నారు.జాంబియా దేశంలో 9 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో రాగి, కోబాల్ట్, గ్రాఫైట్, నికెల్ నిల్వలు ఉన్నాయి. వీటిని భారత ప్రభుత్వానికి కేటాయించగా, గత ఏడాది అక్టోబరులో ఒప్పందం కుదిరింది. కానీ ఇక్కడ మైనింగ్ చేయాలంటే స్థానిక ప్రభుత్వానికి 30% భాగస్వామ్యం ఇవ్వాల్సి ఉంటుంది.ప్రపంచంలోని లిథియం నిల్వల్లో 20%: జింబాబ్వే దేశంలో లిథియం, ప్లాటినం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నిల్వలు ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచంలోని లిథియం నిల్వల్లో 20 శాతం ఇక్కడే ఉన్నాయి. భారత్–ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశం–2025లో ఇక్కడ మైనింగ్‌పై ఒప్పందం కుదిరింది.మొజాంబిక్ దేశంలో అధికంగా గ్రాఫైట్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, టైటానియం, బొగ్గు నిల్వలున్నాయి. మొజాంబిక్‌తో భారత్ ఎగ్జిమ్ బ్యాంక్ మైనింగ్‌పై ఒప్పందం చేసుకుంది. ఈ దేశ ఉత్తర భాగంలో మినహాయించి, మిగతా చోట్ల మైనింగ్‌కు ఆస్కారముంది.ప్రపంచంలో అత్యధిక కోబాల్ట్ ఖనిజ ఉత్పత్తిదారు కాంగో దేశమే. ఇక్కడ కోబాల్ట్, రాగి, కోల్టాన్ ఖనిజాలు ఉన్నాయి. కోబాల్ట్ మైనింగ్ పై కాబిల్ దృష్టి సారించింది.చిలీ దేశంలో రాగి, లిథియం నిక్షేపాలు ఉన్నాయి. అటకామా ప్రాంతంలో ప్రపంచంలోనే అత్యధిక లిథియం నిల్వలున్నాయి. క్రిటికల్ మినరల్స్‌పై చిలీ ప్రభుత్వంతో భారత్ గతంలో ఒప్పందం కుదుర్చుకుంది. లిథియం తవ్వకాలకు కాబిల్ సమాయత్తమవుతోంది.బ్రెజిల్ దేశంలో నియోబియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, టైటానియం మినరల్స్, మాంగనీస్ నిక్షేపాలున్నాయి. అలాగే బీచ్‌శాండ్‌లో ఇల్మనైట్, రూటైల్ దొరుకుతాయి. భారత్, బ్రెజిల్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. అయితే అమెజాన్ పర్యావరణ నిబంధనలు కఠినంగా ఉంటాయి.ఆస్ట్రేలియా దేశంలో ఇక్కడ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, లిథియం, బీచ్‌శాండ్, కోబాల్ట్, నికెల్ నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. భారత్‌కు చెందిన నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (చీూజ ) ఆస్ట్రేలియాలో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

# ఒక్క లవంగం మీ జీవితాన్నే మార్చేస్తుంది.. ఎలా అంటే?



లవంగం ఆరోగ్యానికి చాలా మంచిది. సుగంధ ద్రవ్యాలలో ఒక్కటైన దీనిని ప్రతి రోజూ ఒకటి తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయంట. ముఖ్యంగా ఇది మిమ్మల్ని ఆసుపత్రి వైపుకు మల్లకుండా చేసి మీ జీవితాన్నే ఆనందంగా మార్చుతుందంట. కాగా, అది ఎలానో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ప్రతి ఒక్కరి వంట ఇంట్లో ఉండే దినుసుల్లో లవంగాలు ఒకటి. దీనిలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయంట. అయితే ఈ లవంగాన్ని ప్రతి రోజూ ఉదయం ఒకటి నమలడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని చెబుతున్నారు వైద్య నిపుణులు. ముఖ్యంగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ శరీరానికి చాలా మేలు చేస్తాయంట.

ప్రతి రోజు ఒక లవంగాన్ని నమలడం వలన ఇది కాలేయ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందంట. అలాగే, లవంగం డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుందంట. ఇందులో ఉండే ఔషధ గుణాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటం వలన ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపు సమస్యలను తగ్గిస్తుంది. అదే విధంగా కాలేయ పనితీరును మెరుగు పరిచి, ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుందంట.

ప్రతి రోజూ ఉదయం ఒక లవంగాన్ని నమలడం వలన ఇది రక్తంలోని చక్కెరను నియంత్రణలో ఉంచుతుందంట. ఇందులో ఉండే నైగ్రిస్ అనే సమ్మేళనం రక్త కణాలలోని చక్కెరను తొలిగించి, ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాల పనితీరును మెరుగు పరుస్తుందంట. ముఖ్యంగా టైప్ 2 మధుమేహాన్ని తగ్గిస్తుందంట. అందుకే మధుమేహ వ్యాధి గ్రస్తులు రోజూ ఒక లవంగం తీసుకోవడం చాలా మంచిదంట.

రోజూ ఉదయం ఒక లవంగాన్ని నమలడం వలన ఇది నోటిలో, పేగులలోని జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని మెరుగు పరిచి, జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. అలాగే దీనిని మీరు ఆహారంలో చేర్చుకోవడం వలన కూడా కడుపు సంబంధ సమస్యల నుంచి ఉపశమనం కలిగించి, అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుందంట.

ఎముకల ఆరోగ్యానికి లవంగం చాలా మంచిదంట. అందువలన ప్రతి రోజూ ఉదయం ఒక లవంగం తీసుకోవడం వలన ఇది ఎముకలను బలంగా తయారు చేస్తుందంట. అంతే కాకుండ దంత ఆరోగ్యానికి కూడా ఇది చాలా మంచిదంట. లవంగం నమలడం వలన ఇది చిగుళ్ల సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుందంట.



# ఉదయాన్నే గోరు వెచ్చటి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?







ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీర్ణక్రియ సాఫీగా సాగడం,రక్త ప్రసరణను మెరుగు పరచడం ఇలా అనేక లాభాలు ఉన్నాయంట. కాగా అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

మార్నింగ్ లేవగానే ఒక గ్లాస్ గోరువెచ్చటి నీటితో మీరు మీ రోజును ప్రారంభించడం వలన ఇది శరీరంలోని వ్యర్థాలను తొలిగిస్తుందంట. తలనొప్పి, గొంతు సమస్యలు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉశమనం కలిగేలా చేస్తుంది. అలాగే బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. అందుకే ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటిని తాగాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

ఉదయం లేచిన వెంటనే ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన అది మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందంట. ముఖ్యంగా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడమే కాకుండా మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ, ఉబ్బరం వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ సక్రమంగా సాగేలా చేస్తుంది. అందుకే జీర్ణసంబంధ సమస్యలు ఉన్న వారు తప్పకుండా ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగాలంట.



ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుందంట. అంతే కాకుండా శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. బాడీ టెంపరేచర్‌ను తగ్గిస్తుంది. రాత్రి సమయంలో జీర్ణక్రియ వలన కోల్పోయిన ద్రవాలను నింపడంలో ఇది ఉపయోగపడుతుంది. దీని వలన డీ హైడ్రేషన్ సమస్య రాదు.

చర్మ ఆరోగ్యానికి గోరు వెచ్చటి నీరు చాలా మంచిది. వీటిని ప్రతి రోజూ తాగడం వలన ఇది చర్మాన్ని నిగారింపుగా తయారు చేస్తుంది.మొటిమలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలాగే వేడి నీరు శరీరం నుంచి మలినాలను తొలిగించి, చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. అదే విధంగా చర్మ సమస్యలు రాకుండా కాపాడుతుందంట.



మనస్సుకు ప్రశాంతత : ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన ఇది మనసుకు హాయిని, ప్రశాంతతను ఇస్తుందంట.గోరు వెచ్చటి నీరు తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగడం, రక్త ప్రసరణ మెరుగుపడటం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవు, దీంతో ఇది మనసుకు కాస్త ప్రశాంతతను ఇస్తుంది. అలాగే రోజు గోరు వెచ్చటి నీరు తాగడం వలన చాలా ఉత్సాహంగా ఉంటారంట.

### మొహమాటంతో ఎవరేపని చెప్పినా 'నో' చెప్పలేకపోవతున్నారా?


# జాగ్రత్త.. మీకు పీకల్లోతు కష్టాలు తప్పవంతే..

ఎవరైనా ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా మొహమాటంతో 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా.. కొంత మందికి కాస్త మొహమాటం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎవరైనా సహాయం అడిగినప్పుడు, లేదంటే ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా భయపడిపోయి అన్ని పనులను నెత్తిన వేసుకోవడం వల్ల ఇతరులు దుర్వినియోగం చేసుకునే అవకాశం ఉంది.

అందుకే ప్రతిదానికీ 'ఎస్'అని చెప్పే ఈ అలవాటుకు వెంటనే గుడ్ బై చెప్పాలి. ఒక వేళ ఇలా చెప్పలేకపోతే లేనిపోని సమస్యలను మనకు మనమే కొని తెచ్చుకుంటున్నట్లు అవుతుంది. కాబట్టి వర్క్ ప్రదేశాల్లో అయినా, మన వ్యక్తిగత జీవితాల్లో అయినా 'వద్దు' అని చెప్పాల్సిన సందర్భాల్లో ఖచ్చితంగా చెప్పేయాలి. ముఖ్యంగా కొన్ని సందర్భాల్లో తప్పనిసరిగా 'నో' చెప్పాలి. 'నో' అని చెప్పే అలవాటును పెంపొందించుకోవడం ఎందుకు ఇంత ముఖ్యమో ఇక్కడ తెలుసుకుందాం..

**నో చెప్పడం ఎంత ముఖ్యమో మీకు తెలుసా?**

నో చెప్పే అలవాటును పెంపొందించుకోవడం వల్ల మీ ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరగడమే కాకుండా, ఇతరులు మిమ్మల్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది. అందుకే "నో" చెప్పడం చాలా ముఖ్యం.




**మీ విలువను పెంచుతుంది**

ప్రతిదానికీ 'ఎస్' అని చెప్పడం మంచి అలవాటు కాదు. మీ సౌలభ్యం ప్రకారం కొన్ని సందర్భాల్లో నో చెప్పడం కూడా నేర్చుకోవాలి. ఇది మీ విలువను, ఆత్మగౌరవాన్ని పెంచుతుంది.

**ఒత్తిడిని నివారించవచ్చు**

మీరు బిజీగా ఉన్నప్పుడు.. ఎవరైనా వచ్చి నా కోసం ఈ పని చేయగలరా? అని అడిగితే మీరు 'ఎస్' అని చెబితే మీ పని ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి అధికంగా వర్క్ ఉన్నప్పుడు.. ఎవరు అడిగినా సరే 'నో' అని చెప్పండి. ఇది మీ మానసిక ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

**ఆత్మవిశ్వాసం**

ప్రతిదానికీ ఎస్ లేదా నో అని చెప్పడం కూడా కాదు. కొన్ని సందర్భాల్లో కాదు అని చెప్పడం నేర్చుకోవాలి. ఇలా మీరు మీ స్వంత నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఇది మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.

**ఆరోగ్యకరమైన సరిహద్దులు**

స్పష్టంగా నో చెప్పడం వల్ల ఇతరులు వారి హద్దులను మీరరు. మీ సరిహద్దులను గౌరవిస్తారు. ఇది మీ కోసం జీవించే అవకాశాన్ని ఇస్తుంది. ముఖ్యంగా, ఇతరులు మిమ్మల్ని వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది.


# కొత్తిమీరతో 12 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..ఈ వ్యాధులకు దివ్యౌషధం..!



కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. మనం వంటల్లో చాలా రకాల ఆకుకూరలు ఉపయోగిస్తాము. వాటిలో అత్యంత ప్రత్యేకమైనది కొత్తిమీర ఆకు. కొత్తిమీరను అనేక సాంప్రదాయ వైద్య విధానాలలో కూడా ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు త్రాగడం వల్ల గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీరలో ఉండే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగనిరోధక శక్తి బాగున్నప్పుడు, జలుబు, దగ్గు, జ్వరం వంటి కాలానుగుణ వ్యాధులు త్వరగా రావు. కొత్తిమీరలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది.

### కొవ్వును వెన్నలాగా కరిగించే బట్టర్ ఫ్రూట్..!

# ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అవాక్కే..



ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి. అవకాడో ఆరోగ్యకరమైన, పోషకాలు అధికంగా ఉండే పండు. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు దీనిని తినడానికి ఇష్టపడరు. మీరు అవకాడోను క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం బాగుంటే, మీకు డాక్టర్‌తో అవసరమే ఉండదని చెబుతున్నారు. ప్రధానంగా ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవకాడోలో విటమిన్ వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అవకాడోలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫుడ్. అవకాడో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అవకాడోలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. అవకాడోలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి.

### జ్ఞాపక శక్తి కావాలా? అయితే గిన్నెడు

# పెరుగులో అర స్పూన్ ఇది కలిపి తిన్నారంటే..




పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల.. పెరుగు ఆరోగ్యానికి మేలు చేస్తుందని అందరికీ తెలిసిన విషయమే. ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఎముకలను బలపరుస్తుంది. పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. అయితే చక్కెర ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మంది దీనిని తీసుకోవడానికి జంకుతుంటారు. కానీ ఈ విధంగా పెరుగుతో కలిపి చక్కెర తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగుతో చక్కెరను కలిపి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..**

పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మాత్రమే కాకుండా శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. పెరుగులో చక్కెర కలపడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. అంతే కాదు పెరుగు, చక్కెర మిశ్రమం రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలాగే శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. పిల్లలకు పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని ఇవ్వడం వల్ల వారి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అలసట, ఒత్తిడి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోజనం తర్వాత ఒక కప్పు పెరుగులో అర టీస్పూన్ చక్కెర కలిపి తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్యల నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. ఈ విధంగా పెరుగు తీసుకోవడం వల్ల గుండెల్లో మంట సమస్య వెంటనే తగ్గుతుంది. శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే, పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మంచిది. దీని వల్ల శరీరం చల్లబడి, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల శారీరక బలం పెరుగుతుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని తీసుకోవడం మంచి ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి త్వరగా బయటపడవచ్చు. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

### ఇలా తెల్ల శనగలు తింటే.. బరువు,

# షుగర్.. రెండూ తగ్గుతాయట..!



సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. మధుమేహం.. ప్రస్తుతం షుగర్ వ్యాధి కామన్‌గా మారిపోయింది. సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా నేటి రోజుల్లో చాలా మంది ఈ షుగర్ బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయిందంటే.. దానిని పూర్తిగా నిర్మూలించలేం.. కానీ, సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. రక్తంలోని చక్కర పరిమాణాలు పెరగడంతో పాటు తగ్గడం వంటి సమస్యలకు అనేక కారణాలు ఉండవచ్చు. నిజానికి మంచి ఆహారం తీసుకుంటేనే షుగర్ లెవెల్ ఎల్లప్పుడు కంట్రోల్ గా ఉంటాయి. లేదంటే పెరగడం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అల్పాహారంలో ఎల్లప్పుడూ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహార పదార్థాలు ఎక్కువగా ఉండేటట్టు చూసుకోండి. ఇలాంటివి తింటేనే షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజు తెల్ల శనగలను ఉడికించి తీసుకుంటే మంచి ఫలితాలు పొందుతారు. తెల్ల శెనగల్లు ఐరన్‌తో పాటు పొటాషియం ఎక్కువ, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ కలిగి ఉంటాయి. కాబట్టి రోజు తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. తెల్ల శనగలను తినడం వల్ల సులభంగా బరువు కూడా తగ్గొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది వెయిట్ లాస్ అయ్యేలా చేస్తుంది. అలాగే తెల్ల శనగలను తినడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా పూర్తిగా తగ్గిపోతాయని నిపుణులు తెలుపుతున్నారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



# యాపిల్ లవర్స్‌కు షాక్ - ఐఫోన్ 18 ప్రో ధరల మోత


**ఫోల్డబుల్ 'అల్ట్రా' రాకతో యాపిల్ సంచలనం!**

**భారీగా పెరగనున్న ఐఫోన్ 18 ప్రో సిరీస్ ధరలు**

**విడిభాగాల ధరల పెరుగుదలే కారణమంటున్న నిపుణులు**

**మార్కెట్లోకి యాపిల్ తొలి ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ అల్ట్రా'**

**5000ఎంఏహెచ్ భారీ బ్యాటరీతో రానున్న అల్ట్రా మోడల్**




టెక్ దిగ్గజం యాపిల్ నుంచి రాబోయే కొత్త ఐఫోన్‌ల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రతి ఏటా సెప్టెంబర్‌లో జరిగే మెగా ఈవెంట్‌లో యాపిల్ తన కొత్త ఉత్పత్తులను ఆవిష్కరించడం ఆనవాయితీ. ఈసారి ఐఫోన్ 18 ప్రో సిరీస్‌తో పాటు, యాపిల్ నుంచి రానున్న మొట్టమొదటి ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ అల్ట్రా'పై మార్కెట్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, తాజా లీక్‌ల ప్రకారం ఈసారి కొత్త ఐఫోన్‌ల ధరలు వినియోగదారుల జేబులకు గట్టిగానే చిల్లు పెట్టేలా ఉన్నాయి. ఫోర్బ్స్ కథనం ప్రకారం.. ప్రముఖ మార్కెట్ రీసెర్చ్ సంస్థ 'కౌంటర్‌పాయింట్ రీసెర్చ్' అంచనాల మేరకు ఐఫోన్ 18 ప్రో సిరీస్ తయారీ ఖర్చు గణనీయంగా పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో ఎన్‌ఏఎన్‌డీ స్టోరేజ్, డీఆర్‌ఏఎం మెమరీ వంటి కీలక భాగాల ధరలు పెరగడమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. దీనికి తోడు, ఈ సిరీస్‌లో ఉపయోగించనున్న 2 నానోమీటర్ టెక్నాలజీ ప్రాసెసర్, కొత్త 'వేరియబుల్-అపెర్చర్' కెమెరా సిస్టమ్ కూడా ఉత్పత్తి వ్యయాన్ని పెంచాయి. ఈ భారాన్ని యాపిల్ వినియోగదారులపై మోపే అవకాశం ఉందని, కొన్ని వేరియంట్ల ధరలు ఏకంగా $200 (సుమారు రూ. 16,500) వరకు పెరగవచ్చని నివేదికలు చెబుతున్నాయి. ధరల పెంపు వార్తలు ఒకవైపు ఉంటే, యాపిల్ తొలి ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ అల్ట్రా'కు సంబంధించిన ఆసక్తికర వివరాలు బయటకు వచ్చాయి. మీడియాటెక్ రిపోర్ట్ ప్రకారం.. చైనాకు చెందిన టిప్‌స్టర్ 'డిజిటల్ చాట్ స్టేషన్' వీబోలో పంచుకున్న సమాచారం మేరకు యాపిల్ బ్యాటరీ సరఫరాదారు రెండు విడివిడి బ్యాటరీ సెల్స్‌ను సర్టిఫై చేశారు. ఇలాంటి డ్యూయల్-సెల్ బ్యాటరీలను సాధారణంగా ఫోల్డబుల్ ఫోన్లలో వాడతారు. ఈ రెండు బ్యాటరీల మొత్తం కెపాసిటీ 4,883ఎంఏహెచ్‌గా ఉందని, మార్కెట్లోకి వచ్చేసరికి దీనిని 5,000ఎంఏహెచ్ బ్యాటరీగా ప్రమోట్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే నిజమైతే, ఈ ఫోన్ బ్యాటరీ లైఫ్‌లో శామ్‌సంగ్, గూగుల్ వంటి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇవ్వనుంది. బ్యాటరీ అప్‌గ్రేడ్‌లు కేవలం అల్ట్రా మోడల్‌కే పరిమితం కాకుండా, ఐఫోన్ 18 ప్రో, ప్రో మ్యాక్స్ మోడళ్లలోనూ ఉండనున్నాయి. ముఖ్యంగా ప్రో మ్యాక్స్ వెర్షన్‌లో బ్యాటరీ సైజుతో పాటు బరువు కూడా పెరగనుంది. ల్యాప్‌టాప్ అవుట్‌లెట్ నివేదిక ప్రకారం, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ బరువు 240 గ్రాములు దాటవచ్చని అంచనా. ఇక ఈసారి బ్లాక్ కలర్ స్థానంలో డార్క్ చెర్రీ, లైట్ బ్లూ, సిల్వర్ వంటి కొత్త రంగులు అందుబాటులోకి వస్తాయని సమాచారం. ఎప్పటిలాగే, ఈ లీకులపై యాపిల్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. సెప్టెంబర్‌లో జరిగే వార్షిక ఈవెంట్‌లో ఐఫోన్ 18 సిరీస్, ఐఫోన్ అల్ట్రా పూర్తి వివరాలు, ధరలపై స్పష్టత రానుంది.

# రెండోసారి ధరలు పెంచిన మహీంద్రా ఏ మోడల్‌పై ఎంత భారం?

**గరిష్ఠంగా 2.7% వరకు పెరిగిన ధరలు**

**బొలెరోపై రూ.49 వేల వరకు పెంపు**

**ఎక్స్‌ఈవీ 9ఎస్ ధర రూ.70 వేలు పెరిగింది**

**స్కార్పియో ఎన్ ధరల్లో మార్పు లేదు**

**ముడిసరుకు ధరల పెరుగుదలే కారణమని కంపెనీ వెల్లడి**




మహీంద్రా తన ఎస్‌యూవీ శ్రేణి ధరలను మరోసారి పెంచింది. ముడిసరుకు ధరలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. గరిష్ఠంగా 2.7 శాతం వరకు ధరలు పెంచింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 2.5 శాతం వరకు ధరలు పెంచిన మహీంద్రా.. ఇప్పుడు రెండోసారి రేట్లు సవరించింది. స్కార్పియో ఎన్ మినహా దాదాపు అన్ని పెట్రోల్, డీజిల్ ఎస్‌యూవీలపై ఈ పెంపు వర్తిస్తుంది. బొలెరోపై అత్యధికంగా రూ.49 వేల వరకు ధర పెరిగింది. థార్ 3-డోర్, థార్ రాక్స్, ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో, బొలెరో నియో, స్కార్పియో క్లాసిక్, ఎక్స్‌యూవీ 7ఎక్స్‌వో మోడళ్ల ధరలు కూడా పెరిగాయి. అయితే స్కార్పియో ఎన్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. తాజా ధరల ప్రకారం ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో ప్రారంభ ధర రూ.7.79 లక్షలు కాగా, థార్ రాక్స్ ధర రూ.12.52 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఎక్స్‌యూవీ 7ఎక్స్‌వో ధర రూ.13.99 లక్షల నుంచి మొదలవుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో మాత్రం ఎక్స్‌ఈవీ 9ఎస్ ధరను మాత్రమే పెంచింది. దీని ప్రారంభ ధర రూ.19.95 లక్షల నుంచి రూ.20.65 లక్షలకు చేరింది. అంటే ఒక్కసారిగా రూ.70 వేల పెరిగింది. ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో ఈవీ, బీఈ 6, ఎక్స్‌ఈవీ 9ఈ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఇటీవల టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, బీవైడీ వంటి కంపెనీలు కూడా ధరలు పెంచిన నేపథ్యంలో మహీంద్రా కూడా అదే బాటలో నడిచింది.

# రష్యా చమురు కొంటే 500 శాతం సుంకం

**అమెరికాలో బిల్లు సిద్ధం!**

**ట్రంప్ ప్రభుత్వంతో ఒప్పందానికి వచ్చిన సెనెటర్లు**

**రష్యా యుద్ధానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న దేశాలే లక్ష్యమని వెల్లడి**

**ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై తీవ్ర ప్రభావం**

**రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ ఒకటి**

**కొన్ని దేశాలకు 180 రోజుల మినహాయింపు ఇచ్చేలా బిల్లు**

**అమెరికా సెనెట్‌లో 84 మంది సభ్యుల మద్దతు**



రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలకు అమెరికా గట్టి హెచ్చరిక పంపే దిశగా అడుగులు వేస్తోంది. ఇందుకోసం కొత్త ఆంక్షల బిల్లును తీసుకురానుంది. ట్రంప్ ప్రభుత్వంతో నలుగురు అమెరికా సెనెటర్లు ఇప్పటికే ఒప్పందానికి వచ్చినట్లు ప్రకటించారు. రష్యా యుద్ధానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ బిల్లు ఉద్దేశమని తెలిపారు. రష్యా నుంచి చమురు, సహజ వాయువు, యురేనియం, పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేసే దేశాలే లక్ష్యంగా చేసుకున్నారు. ఆయా దేశాల నుంచి అమెరికాకు వెళ్లే వస్తువులపై 500 శాతం వరకు సుంకం విధించే ప్రతిపాదనను బిల్లులో పొందుపర్చారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఎందుకంటే రష్యా నుంచి అత్యధికంగా చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ ఒకటి. గతంలోనూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహమ్ భారత్, చైనాలను ఉద్దేశించి హెచ్చరికలు చేశారు. రష్యా చమురు కొనుగోళ్లు కొనసాగిస్తే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. అయితే అమెరికా జాతీయ భద్రతకు అవసరమైతే ఏదైనా దేశానికి 180 రోజుల మినహాయింపు ఇచ్చే అవకాశం బిల్లులో ఉంచారు. ఈ బిల్లుకు అమెరికా సెనెట్‌లో ఇప్పటికే 84 మంది సభ్యులు మద్దతు ప్రకటించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు రష్యాపై మరింత ఒత్తిడి తీసుకురావడమే దీని లక్ష్యమని సెనెటర్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో ఈ బిల్లు ఆమోదం పొందితే భారత్ వంటి దేశాల ఇంధన దిగుమతులు, వాణిజ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో స్వల్పంగా పెరిగిన పసిడి ధరలు

**అంతర్జాతీయ ఉద్రిక్తతల కారణంగా పెరిగిన బంగారం ధరలు**

**హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,44,830**

**కిలో వెండిపై రూ.100 పెరిగి రూ.2,44,900కి చేరిక**

**దేశంలో చెన్నైలో అత్యధికంగా, హైదరాబాద్‌లో కాస్త తక్కువగా పసిడి రేట్లు**



అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తుండటంతో పసిడికి డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో, నేడు హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,44,830గా నమోదైంది. తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడల్లో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ.1,32,760 వద్ద కొనసాగుతుండగా, 18 క్యారెట్ల ధర రూ.1,08,630 వద్ద స్థిరపడింది. పసిడితో పాటు వెండి ధరలోనూ స్వల్ప పెరుగుదల నమోదైంది. కిలో వెండిపై రూ.100 మేర పెరగడంతో ప్రస్తుతం దాని ధర రూ.2,44,900కి చేరింది. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర గరిష్ఠంగా రూ.1,45,650గా ఉండగా, ఢిల్లీలో రూ.1,44,960గా నమోదైంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో పసిడి ధరలు హైదరాబాద్‌తో సమానంగా కొనసాగుతున్నాయి. వినియోగదారులు నగల దుకాణాలలో లైవ్ రేట్లను సరిచూసుకున్న తర్వాతే కొనుగోళ్లు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటితో పాటు మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటి అదనపు ఖర్చుల వివరాలను కూడా ముందుగానే అడిగి తెలుసుకోవాలని కోరుతున్నారు.

# హోమ్ లోన్‌తో అద్దె ఇల్లు , కొత్త పన్ను విధానంలో మారిన నిబంధనలివే

**జాగ్రత్త పడకుంటే నష్టమే!**

**అద్దె ఇంటి హోమ్ లోన్‌పై వడ్డీ మినహాయింపు కొత్త విధానంలోనూ కొనసాగింపు**

**జీతం ఆదాయంతో నష్టాన్ని సర్దుబాటు చేసే అవకాశం కొత్త విధానంలో రద్దు**

**సొంతంగా నివసించే ఇంటి లోన్‌పై కొత్త విధానంలో లేని వడ్డీ మినహాయింపు**

**పాత విధానంలోని మినహాయింపులు ఎక్కువగా ఉన్నవారికి పాత విధానమే లాభదాయకం**

**పన్ను ఫైల్ చేసే ముందు రెండు విధానాల్లో లెక్కించుకుని నిర్ణయం తీసుకోవడం ముఖ్యం**

ఇంటిని కొనుగోలు చేసి, దానికి హోమ్ లోన్ చెల్లిస్తూ అద్దెకు ఇచ్చారా? అయితే కొత్త పన్ను విధానం వల్ల మీ పన్ను ప్రయోజనాలు ఎలా మారాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. కొత్త విధానంలో కొన్ని మినహాయింపులు తొలగించినా, అద్దెకు ఇచ్చిన ఆస్తిపై చెల్లించే హోమ్ లోన్ వడ్డీకి పూర్తి మినహాయింపును ప్రభుత్వం కొనసాగిస్తోంది. అయితే, పాత విధానానికి, కొత్త విధానానికి మధ్య 'నష్టాల సర్దుబాటు' విషయంలో వచ్చిన కీలక మార్పు మీ పన్ను భారంపై నేరుగా ప్రభావం చూపుతుంది. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం అద్దెకు ఇచ్చిన ఇంటి హోమ్ లోన్‌పై చెల్లించే వడ్డీకి పాత, కొత్త రెండు పన్ను విధానాల్లోనూ పూర్తి మినహాయింపు లభిస్తుంది. సెక్షన్ 24(బి) కింద దీనికి ఎలాంటి గరిష్ఠ పరిమితి లేదు. దీంతో పాటు, మున్సిపల్ పన్నులు, నికర వార్షిక విలువ (ఎన్ఏవీ)పై 30 శాతం ప్రామాణిక మినహాయింపు కూడా యథాతథంగా కొనసాగుతున్నాయి. వడ్డీ మినహాయింపు ఉన్నప్పటికీ, అసలు మార్పు 'ఆస్తి ద్వారా వచ్చే నష్టం' విషయంలోనే ఉంది. ఉదాహరణకు, మీరు చెల్లించే హోమ్ లోన్ వడ్డీ, ఇతర మినహాయింపులు.. మీకు వచ్చే అద్దె ఆదాయం కంటే ఎక్కువగా ఉంటే, అక్కడ నష్టం ఏర్పడుతుంది. పాత పన్ను విధానం: ఈ నష్టాన్ని (గరిష్ఠంగా రూ. 2 లక్షల వరకు) మీ జీతం, వ్యాపారం లేదా ఇతర ఆదాయాలతో సర్దుబాటు చేసుకునేందుకు వీలుండేది. ఇది పన్ను భారాన్ని గణనీయంగా తగ్గించేది. ఈ వెసులుబాటును పూర్తిగా తొలగించారు. అంటే, అద్దె ఇంటి వల్ల వచ్చే నష్టాన్ని మీ జీతం ఆదాయంతో సర్దుబాటు చేయలేరు. దీనినే 'క్రాస్-హెడ్ అడ్జస్ట్‌మెంట్' రద్దు చేయడం అంటారు. వడ్డీ మినహాయింపు కేవలం అద్దె ఆదాయానికి మాత్రమే పరిమితం అవుతుంది.



**సొంత ఇంటికి, అద్దె ఇంటికి తేడా గమనించాలి**

మీరు సొంతంగా నివసించే ఇంటి హోమ్ లోన్‌పై కొత్త పన్ను విధానంలో ఎలాంటి వడ్డీ మినహాయింపు లభించదు. కానీ, అద్దెకు ఇచ్చిన ఇంటికి మాత్రం రెండు విధానాల్లోనూ వడ్డీ మినహాయింపు ఉంటుంది. కేవలం నష్టాల సర్దుబాటులోనే మార్పు ఉంది.

**ఏ విధానం ఎంచుకోవాలి?**

మీకు హోమ్ లోన్ వడ్డీతో పాటు ఈపీఎఫ్, పీపీఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్, హెచ్ఆర్ఏ వంటి ఇతర మినహాయింపులు ఎక్కువగా ఉంటే పాత పన్ను విధానమే లాభదాయకంగా ఉంటుంది. ఎందుకంటే, అక్కడ రూ. 2 లక్షల వరకు నష్టాన్ని జీతం ఆదాయంతో సర్దుబాటు చేసుకుని పన్ను ఆదా చేసుకోవచ్చు. అందువల్ల, ఐటీఆర్ ఫైల్ చేసే ముందు రెండు విధానాల్లోనూ మీ పన్ను భారాన్ని లెక్కించుకుని, ఏది ప్రయోజనకరంగా ఉంటే దానిని ఎంచుకోవడం తెలివైన పని అని పన్ను నిపుణులు సూచిస్తున్నారు.

# షేర్ మార్కెట్‌లో జోష్.. 827 పాయింట్లు దూసుకెళ్లిన సెన్సెక్స్

**ఒక శాతానికి పైగా లాభపడ్డ సెన్సెక్స్, నిఫ్టీ**

**ఐటీ, ఆర్థికం, స్థిరాస్తి రంగ షేర్లలో జోరుగా కొనుగోళ్లు**

**కలిసొచ్చిన క్రూడాయిల్ ధరల తగ్గుదల**

**లాభాల్లో జియో ఫైనాన్షియల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు**

**డాక్టర్ రెడ్డీస్, ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా షేర్లు నష్టాల్లో**



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. ఐటీ, ఆర్థికం, స్థిరాస్తి రంగ షేర్లలో జోరుగా కొనుగోళ్లు జరగడంతో ప్రధాన సూచీలు ఒక శాతానికి పైగా ఎగిశాయి. జూన్ త్రైమాసిక ఫలితాల సీజన్ ప్రారంభం కావడంతో ఇన్వెస్టర్లలో ఆశావహ వాతావరణం నెలకొంది. బీఎస్ఈ సెన్సెక్స్ 827.57 పాయింట్లు పెరిగి 77,569.39 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 244.10 పాయింట్లు ఎగిసి 24,206.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఐటీ సూచీ దాదాపు 2 శాతం పెరగడం విశేషం. నిఫ్టీ రియాల్టీ సూచీ 3 శాతానికి పైగా, పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 3 శాతం వరకు ఎగిసింది. నిఫ్టీ50 సూచీలో జియో ఫైనాన్షియల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, రిలయన్స్, ఎస్‌బీఐ లైఫ్ వంటి షేర్లు లాభపడ్డాయి. డాక్టర్ రెడ్డీస్, ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా షేర్లు నష్టాల్లో స్థిరపడ్డాయి. బ్యాంకుల నుంచి వచ్చిన సానుకూల వ్యాపార అప్‌డేట్లు, ఐటీ రంగంపై ఆశావహ అంచనాలు మార్కెట్‌కు బలాన్నిచ్చాయి. స్థిరమైన ఆదాయ అంచనాలు, ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ వ్యయం పెరిగే అవకాశాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అవకాశాలు ఐటీ షేర్లపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచాయని మార్కెట్ నిపుణులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 1 శాతానికి పైగా తగ్గి 75.41 డాలర్లకు, అమెరికా డబ్ల్యూటీఐ క్రూడ్ 71.16 డాలర్లకు పడిపోయింది. ముడి చమురు ధరలు తగ్గడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐ) కొనుగోళ్లు మళ్లీ పెరగడం కూడా భారత మార్కెట్‌కు మద్దతుగా నిలిచాయని నిపుణులు పేర్కొన్నారు.

# కొత్త స్టెల్త్ అవతార్‌లో టాటా హారియర్, సఫారీ.. ధరలు, ఫీచర్లు ఇవే!

**2026 హారియర్, సఫారీ స్టెల్త్ ఎడిషన్‌లు విడుదల**

**టాప్-స్పెక్ వేరియంట్ల ఆధారంగా కొత్త స్టెల్త్ ఎడిషన్‌లను తీసుకొచ్చింది**

**ప్రత్యేక బ్లాక్ ఎక్స్‌టీరియర్, ఆల్-బ్లాక్ క్యాబిన్‌తో కొత్త లుక్**

**పెట్రోల్, డీజిల్ ఇంజిన్‌లతో పాటు మాన్యువల్, ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్లు**

**హారియర్ ధర రూ.23.43 లక్షలు, సఫారీ రూ.24.09 లక్షల నుంచి ప్రారంభం**



టాటా మోటార్స్ తన ప్రీమియం ఎస్‌యూవీ శ్రేణిలో 2026 హారియర్, సఫారీ స్టెల్త్ ఎడిషన్‌లను భారత మార్కెట్లో విడుదల చేసింది. ఇప్పటికే ఉన్న టాప్ స్పెసిఫికేషన్స్‌తో ఫియర్‌లెస్ అల్ట్రా, అకంప్లిష్డ్ అల్ట్రా వేరియంట్ల ఆధారంగా రూపొందించిన ఈ ప్రత్యేక ఎడిషన్‌లు ఆకర్షణీయమైన బ్లాక్ థీమ్, ప్రీమియం ఇంటీరియర్‌తో కొనుగోలుదారులను ఆకట్టుకునేలా తీసుకొచ్చింది. ఇంజిన్, పనితీరులో ఎలాంటి మార్పులు చేయకుండా ప్రధానంగా డిజైన్‌పై దృష్టి పెట్టింది. 2026 టాటా హారియర్ స్టెల్త్ ఎడిషన్ ధర రూ.23.43 లక్షల నుంచి రూ.26.01 లక్షల (ఎక్స్‌షోరూమ్) వరకు ఉంది. సఫారీ స్టెల్త్ ఎడిషన్ ధర రూ.24.09 లక్షల నుంచి రూ.26.76 లక్షల (ఎక్స్‌షోరూమ్) వరకు నిర్ణయించింది. గతంలో పరిమిత సంఖ్యలో స్టెల్త్ ఎడిషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన టాటా.. ఈసారి అధికారికంగా రెండు ఎస్‌యూవీ మోడళ్లలోనూ స్టెల్త్ ఎడిషన్‌ను అందిస్తోంది. స్టెల్త్ ఎడిషన్‌లో ప్రధాన ఆకర్షణ స్టెల్త్ బ్లాక్ ఎక్స్‌టీరియర్ కలర్. 19 అంగుళాల మాటే స్టెల్త్ బ్లాక్ అల్లాయ్ వీల్స్‌తో పాటు ముందు ఫెండర్‌పై ప్రత్యేక 'స్టెల్త్' బ్యాడ్జ్‌ను అమర్చారు. దీంతో డార్క్, రెడ్ డార్క్ ఎడిషన్‌లతో పోలిస్తే ఈ వేరియంట్‌కు మరింత ప్రత్యేకమైన రూపు వచ్చింది. క్యాబిన్‌లో పూర్తిగా బ్లాక్ థీమ్‌ను అందించారు. కార్బన్ నాయిర్ లెదరెట్ సీట్లు, ప్రత్యేక టెర్రైన్ రెస్పాన్స్ డయల్‌తో ప్రీమియం ఫీల్ కల్పించారు. 14.9 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్, వైర్‌లెస్ ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, 13 స్పీకర్ల జేబీఎల్ డాల్బీ అట్మాస్ ఆడియో సిస్టమ్, డ్యూయల్ జోన్ క్లైమేట్ కంట్రోల్, పనోరమిక్ సన్‌రూఫ్, 360 డిగ్రీ కెమెరా, లెవల్-2 అడాస్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. స్టెల్త్ ఎడిషన్‌లో ఇంజిన్‌లలో ఎలాంటి మార్పులు చేయలేదు. 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ 170 హెచ్‌పీ శక్తి, 280 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అలాగే 2.0 లీటర్ టర్బో డీజిల్ ఇంజిన్ 170 హెచ్‌పీ పవర్, 350 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. రెండు ఇంజిన్‌లకూ 6-స్పీడ్ మాన్యువల్, 6-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్స్ అందుబాటులో ఉన్నాయి.




# సుకుమారి వెనకున్న రహస్యం

తిరువీర్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం ‘ఓ..సుకుమారి’. భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం థియేట్రికల్ ట్రైలర్‌ని అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి లాంచ్ చేశారు. కథానాయిక దామినికి ఊరంతా భయపడుతుంటారు. అందుక్కారణం..ఆమెను ఎవరైనా తాకితే వారికి కరెంట్ షాక్ కొడుతుంది. ఈ రహస్యాన్ని దాచిపెట్టి ఆమెకు హీరోతో పెళ్లి చేస్తారు. ఆ తర్వాత అసలు విషయం తెలిసిన హీరో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు? వారి దాంపత్యం ఎలా సాగింది? అన్నదే ఈ చిత్ర కథాంశం. పల్లెటూరి నేపథ్యంలో ట్రైలర్ ఆద్యంతం వినోదం, భావోద్వేగాల కలబోతగా సాగింది. మురళీధర్ గౌడ్, విష్ణు ఓయి, ఝాన్సీ, ఆమని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భరత్ మంచిరాజు, దర్శకత్వం: భరత్ దర్శన్.

# మళ్లీ షురూ

‘వారణాసి’ షూటింగ్ పనులు మళ్లీ ఉపందుకున్నాయి. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా ‘వారణాసి’. ప్రియాంకా చోప్రా పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌కు ఇటీవల చిన్న విరామం వచ్చింది. దీంతో కుటుంబంతో కలిసి విదేశాలకు విహార యాత్రకు వెళ్లారు మహేశ్‌బాబు. మరోవైపు తన గత చిత్రాలు (ఆర్‌ఆర్‌ఆర్, బాహుబలి, ఈగ, మర్యాద రామన్న) పారిస్‌లో ప్రదర్శితమైన నేపథ్యంలో అక్కడికి వెళ్లారు రాజమౌళి. తాజాగా ఈ ఇద్దరూ హైదరాబాద్ చేరకున్నారని సమాచారం. దీంతో ‘వారణాసి’ షూటింగ్ మళ్లీ షురూ అయ్యిందని తెలిసింది. ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే ప్రారంభం కానుందట. ఈ షెడ్యూల్‌లో మొదట మహేశ్‌బాబు పాల్గొనరని, ఈ నెల 16 తర్వాత పాల్గొంటారని సమాచారం. ఈ షెడ్యూల్‌లో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఈ షూట్‌లో దాదాపు 3 వేల మంది జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటారని భోగట్టా. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రం 2027 ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది.





# కనకరాజు వచ్చేది ఆరోజే!

వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న ‘కొరియన్ కనకరాజు’ చిత్రాన్ని ఆగస్ట్ 7న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇండియన్-కొరియన్ కల్చర్ కలబోతగా హారర్ కామెడీతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మాతలు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో వరుణ్‌తేజ్ ఓ చేతిలో కత్తి, మరో చేతిలో గ్రెనేడ్ పట్టుకొని రఫ్ అండ్ అల్ట్రా స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. కొరియన్ గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ కథలో వరుణ్‌తేజ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుందని మేకర్స్ తెలిపారు. రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, రచన-దర్శకత్వం: మేర్లపాక గాంధీ.



# ప్రమోషనల్ పోస్ట్‌కు పదిలక్షలు?

సినిమాల పరంగా విజయాలు తక్కువే అయినా అచ్చ తెలుగందం శ్రీలీల క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. అందుకు యూత్‌లో ఈ భామకున్న ఫాలోయింగ్‌ను కారణంగా చెప్పొచ్చు. చూడముచ్చటైన రూపలావణ్యం, చలాకీ నటనతో ఈ భామ కుర్రకారులో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఈ సొగసరి సినిమాల కంటే సోషల్‌మీడియా ద్వారానే భారీగా డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిసింది. శ్రీలీల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో 17 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఈ వేదికలో ఒక్క ప్రమోషనల్ పోస్ట్‌కు ఆమె 5 నుంచి 10 లక్షల వరకు ఛార్జ్ చేస్తున్నట్లు తెలిసింది. మొత్తంగా నెలరోజుల్లో దాదాపు 50 లక్షల వరకు ఈ భామ ఆర్జిస్తున్నదని ఇండస్ట్రీ ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నది. సోషల్‌మీడియాలో బ్రాండ్ కొలాబరేషన్స్ ద్వారా పెద్ద మొత్తంలో ఆర్జిస్తున్న కథానాయికల్లో శ్రీలీల ఒకరని చెబుతున్నారు. మరి ఈ వార్తల్లో నిజమెంతో తెలియదు కానీ.. ట్రేడ్ వర్గాల్లో మాత్రం బాగా ప్రచారమవుతున్నది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.